www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY


20

కరీంనగర్

గురువారం ○ 24-8-2017



రాష్ట్రపతిని కలిసిన ప్రతిపక్ష నేతలు



వేడెక్కుతున్న రాజకీయం

- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న విపక్షాలు
- రాష్ట్రపతి చెంతకు చేరిన నేరెళ్ల ఘటన
- ఉద్రిక్తమవుతున్న కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణ

జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంపై విపక్షాలు ముప్పేట దాడులు చేస్తున్నాయి.. నేరెళ్ల ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేస్తే పరిస్థితులు చక్కబడతాయని ప్రభుత్వం భావించింది.. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని వదిలి పెట్టేలా లేవు.. బుధవారం ప్రతిపక్ష నేతలు ఢిల్లీవెళ్లి రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణపై విమర్శలు గుప్పిస్తున్నారు.. భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభించారని ఆరోపిస్తున్నారు. ప్రభావిత ప్రాంతంలో కాకుండా ప్రజలకు దూరంగా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ వాటిని అడ్డుకుంటున్నారు. ఇలా జిల్లా వ్యాప్తంగా విపక్షాలు వరుసగా ఆందోళనలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

8లో



పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



జిల్లా జైలు

'ఈ' ములాఖత్ ప్రారంభం..

- ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తులు
- దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్‌కు సమాచారం....
- పారదర్శకత పెంచేందుకే.... సూపరింటెండెంట్
- జైలులో నర్సరీ, నోట్‌బుక్ తయారీ పరిశ్రమలు త్వరలో ఏర్పాటు
- ఖైదీలకు మేస్త్రీ, ఎలక్ట్రికల్, ప్లంబర్ విభాగాల్లో నాక్ ద్వారా శిక్షణ

జిల్లా జైలు సంస్కరణల కేంద్రంగా మారింది. ఇప్పటికే జైలులో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్నారు.. ఇటీవల జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌కు మంచి ఆదరణ లభిస్తోంది... ప్రస్తుతం ఖైదీలను కలవాలనుకునే కుటుంబ సభ్యుల కోసం ఈ ములాఖత్‌ను ప్రారంభించారు.. ఇంతకు ముందు ములాఖత్ కోసం వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.. కొంత మంది సిబ్బంది వైఖరిపై విమర్శలు వినిపించేవి.. ఈ ములాఖత్‌తో ఇటువంటి సమస్యలు ఉండవు.. ములాఖత్ కావాలనుకున్నవారు సబంధిత వెబ్‌సైట్‌లోకి వెళ్లి వివరాలు నమోదు చేస్తే అనుమతి లభిస్తుంది.. దీనికి ఎటువంటి రుసుము ఉండదు..

-కరీంనగర్ క్రైం

6లో

- హరితహారం లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలి
- అన్ని పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా మార్చాలి
- జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్



6లో

పంటకోత ప్రయోగాలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

ఆఖరి మజిలీకి ఆధునిక హంగులు

- హుజూరాబాద్‌లో రూ. కోటి 80 లక్షలతో హిందూ శ్మశాన వాటిక సిద్ధం
- రెండెకరాల స్థలంలో నిర్మాణం
- 30న మంత్రి ఈటల చేతుల మీదుగా ప్రారంభం

మధ్యపేజీల్లో...



వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

ఎమ్మెల్యే గంగుల చొరవతో నిర్వాహకులకు ఊరట

-కరీంనగర్ టౌన్

20లో

ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీలపై
చర్యలు తీసుకుంటాం...

● సూర సైదులు, భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, కొదురుపాక వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి అధికారులను నియమించామని జిల్లా భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి సూర సైదులు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు పనిచేస్తున్నాయని, ఆన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేయడంతో పాటు గ్రానైట్ రవాణా కూడా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల్లో అభివృద్ధి పనుల కోసం తీస్తున్న మట్టికి కాంట్రాక్టర్ నుంచి రూ. 25 క్యూబిక్ మీటర్ చొప్పున సీనరేజ్ నిధులను వసూలు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇసుక క్వారీలు ఎన్ని కొనసాగుతున్నాయి ?

అధికారి: ప్రస్తుతం మానేరు వాగులో ఆరు ఇసుక క్వారీలు పనిచేస్తున్నాయి. ఇందులో చీర్లవంచ, చింతల్‌ఠాణా, కొడుముంజ, అనుపురం శాభాష్‌పల్లె, తాడూర్ ఇసుక క్వారీల నుంచి భారీ, చిన్న నీటి పారుదల శాఖలో కొనసాగే పనులతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఇసుకను అందిస్తున్నాం. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలలో కొనసాగే పనులకు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఓవర్‌లోడ్ ఇసుక లారీల రవాణాపై దృష్టిసారించారా ?

అధికారి: జిల్లాలోని ఇసుక క్వారీల నుంచి ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు పనులకు తరలిస్తున్న ఇసుక లారీలను నిత్యం తనిఖీలు చేస్తున్నాం. 9 నెలల వ్యవధిలో 450 లారీల యజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ. కోటి మేర నష్టపరిహారం వసూలు చేశాం. ఇసుక క్వారీలలోనే ఓవర్‌లోడ్ ఇసుక పోయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. క్వారీల వద్ద వివిధ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టే కంపెనీలకు చెందిన సూపర్‌వైజర్లను నియమించి పరిమితికి మించిన ఇసుకను తీసుకపోకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మైనింగ్ చెక్‌పోస్ట్‌లు ఎన్ని ఉన్నాయి?

అధికారి: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాతో పాటు ఓవర్‌లోడ్‌లను నియంత్రించేందుకు గతంలో ఉన్న చెక్‌పోస్ట్‌లను రెవెన్యూ అధికారులు, పోలీసులు తీసివేశారు. ప్రస్తుతం మైనింగ్ శాఖ నుంచే బోయిన్‌పల్లి మండలం కొదురుపాకలో చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశాం. పోలీస్ చెక్‌పోస్ట్‌లోనే మైనింగ్ సిబ్బంది ఉంటున్నారు. త్వరలోనే కంటైనర్‌నుఏర్పాటు చేసి పూర్తి స్థాయి చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో గ్రానైట్ క్వారీలు, క్రషర్‌లు ఎన్ని ఉన్నాయి ?

అధికారి: జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. గ్రానైట్‌ను తరలించేందుకు ఆన్‌లైన్‌లోనే అనుమతులు తీసుకుంటే వాటి ఆధారంగా మైనింగ్ శాఖ నుంచి అనుమతులను అందిస్తున్నాం. అనుమతుల్లో ఉన్న దాని ప్రకారమే గ్రానైట్‌ను తరలించాలి. జిల్లాలో తొమ్మిది క్రషర్‌లు పనిచేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం.



● పెంపుడు జంతువులతో ప్రబలుతున్న వ్యాధులు

● విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తున్న శునకాలు

ముద్దొచ్చే జంతువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మనుషులకు, జంతువులకు మధ్య విడదీయరాని బంధమే ఉంటుంది. పశువులు వ్యవసాయ రంగంలో తోడుగా నిలిస్తే, కోళ్లు, పక్షులు, కుక్కలు విశ్వాసానికి మారుపేరుగా కుటుంబంలో మనుషులుగా కలిసిపోతాయి. కోళ్లు, పక్షుల వల్ల కొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పెంపుడు జంతువుల వల్ల వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

● మైకోబ్యాక్టీరియం ఏవీఎం

మైకోబ్యాక్టీరియం ఏవీఎం అనే బ్యాక్టీరియా వల్ల పక్షి జాతుల్లో క్షయ వ్యాధి ప్రబలుతుంది. పెంపుడు జంతువుల్లో ఉండే ఏవీయన్ ట్యూబర్ క్యులోసిస్‌తో బ్యాక్టీరియాలు మనిషికి ప్రమాదభరితమైన అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్థులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు.

● హిస్టోప్లాస్మసిస్ వ్యాధి

హిస్టోప్లాస్మసిస్ వ్యాధి పక్షులు, కోళ్లకు చెందిన ఎరువు అధికంగా ఉండే నేలలో ఒక రకమైన ఫంగస్ ద్వారా వస్తుంది. ఈ వ్యాధి పక్షులకు సోకదు. మనుషులకు, కుక్కలు, పిల్లులు, పశువులు, గొర్రెలు, గుర్రాలకు సోకుతుంది. మనుషులలో జలుబు, జ్వరం, పొడి దగ్గు వస్తాయి.

● క్రిప్టో కోకోసిస్

కోళ్లు గబ్బిలాల రెట్ట ఉన్న ప్రదేశాల్లో పని చేసే వారు మాస్క్‌లు ధరించాలి. క్రిప్టో కోకోసిస్ అనేది కూడా కోళ్లు, పక్షుల ఎరువు అధికంగా ఉండే నేలల్లో ఫంగస్ ద్వారా పెరిగి గాలి ద్వారా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. రెట్టను పావురాల గూడులను సమీపించినప్పుడు వ్యాధి మనుషులకు వచ్చే ప్రమాదం ఉంది.

● ఏవియన్ ఇన్‌ఫ్లూంజా..

ఇది వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ లాగా ఉంటుంది. అడవి పక్షులు తమపేగుల్లో ఉంచుకుని సంచరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేస్తాయి. ఈ వైరస్ వల్ల వాటికి ఎలాంటి హాని జరుగదు. కోళ్లు, బాతులు, టర్కీ కోళ్ళ వంటి పెంపుడు పక్షులకు ఈ వైరస్ ప్రాణాంతకంగా ఉంటుంది. ఈ వ్యాధికి మనుషులు గుర్రైతే జలుబు, జ్వరం, శ్వాసతీసుకోవడం కష్టంగా మారుతుంది. జ్వరం ఉండడంతో పాటు కండరాల నొప్పులు, తలపోటు, దగ్గు కూడా వస్తుంది.

● క్లమేడియాస్టికై

క్లమేడియాస్టికై అనేది బ్యాక్టిరియాను పోలిన ఒక సాధారణ జీవి, ఇది ప్రపంచవ్యాప్తంగా వంద పక్షి జాతుల్లో వ్యాధిని కలిగిస్తుంది. పక్షుల్లో చిలుకలు, వంగిన ముక్కు కలిగిన వాటికి వస్తాయి. స్మాలో ఎలోనెల్లోసిస్ బ్యాక్టిరియా వల్ల వచ్చే వ్యాధి. కలుషితమైన కోడి గుడ్డు, మాంసం సరిగా ఉడకకపోవడం వల్ల ఈ వ్యాధి మనుషులకు వస్తుంది. పసిపిల్లల్లో ఈ వ్యాధి తీవ్ర అస్వస్థతకు గురవుతుంది.



ముందస్తుగా టీకాలు వేయించాలి...

డాక్టర్ అంజిరెడ్డి, పశు వైద్యాధికారి

పెంపుడు జంతువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి. దీంతో గాయపర్చిన ప్రమాదం సంభవించదు. పెంపుడు జంతువులను నిత్యం శుభ్రంగా ఉంచాలి. కొన్ని పెంపుడు జంతువుల వల్ల ఏర్పడిన బ్యాక్టీరియాలు మనిషిలో అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్తులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు. అస్తమా వ్యాధిగ్రస్థులు పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటి నుండి వెలువడే చిన్న చిన్న క్రిములు తీవ్ర అస్వస్థతకు గురి చేస్తాయి.



కోరుట్ల సాయి ఆలయ సమాచారం

నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20



అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

చారెడు జీతం.. బారెడు పని...

మల్లారపు పురుషోత్తం, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఉద్యోగ్ వాయిస్

సిరిసిల్లటౌన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి. కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చారెడు జీతామిచ్చి బారెడు పని చేయించుకుంటున్నారు. పదో పీఆర్‌సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు పెంచాలి. విద్యాశాఖలోని మహిళ ఉపాధ్యాయులకు వర్తించే ఆకస్మిక సెలవులు 20, ప్రత్యేక ఆకస్మిక సెలవులు వర్తింపజేయాలి. వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవును మంజూరు చేయాలి. ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు జారీ చేయాలి. వేసవి సెలవుల్లో వేతనాలను చెల్లించాలి. ఆది వారం, ఇతర సెలవు రోజుల్లో పనిచేసిన వారికి మరుసటి రోజు సెలవు ఇవ్వాలి. స్పెషల్ ఆఫీసర్లను, ఉపాధ్యాయులను, సిబ్బందిని రెగ్యూలర్ చేయాలి. రాష్ట్రంలో 6 నుంచి 10వ తరగతి వరకు కేజీబీవీను నిర్వహిస్తున్నారు. మూడు తరగతుల నిర్వాహణకు ఇచ్చే జీతాల డబ్బుతో ఐదు తరగతులు నిర్వహించి ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి తక్కువ జీతాలను చెల్లిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని కేజీబీ వీల వేతనాల కంటే మన రాష్ట్రంలోనే వేతనాలు చాలా తక్కువ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 9, 10 తరగతులకు నిర్వహణకు అవసరమైన డబ్బును అదనంగా కేటాయించినట్లయితే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మెరుగైన జీతాలు చెల్లించవచ్చు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

సుభాష్‌నగర్: భవన నిర్మాణ కార్మికులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షలకు పైగా మంది భవన నిర్మాణ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. వారు పని చేసే ప్రదేశాలలో ఎలాంటి జాగ్రత్త చర్యలు చేపట్టడం లేదని సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఆరోపించారు. మరణించిన కార్మికులకు సంబంధించిన క్లైమ్‌లు లేబర్ ఆఫీసులో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు స్వంత ఇండ్లు కూడా లేవని, ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ మంజూరు చేయాలన్నారు. కార్మికులకు లేబర్ అడ్డాలు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, షెడ్లు నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని జిల్లా లేబర్ అధికారి కార్యాలయంలో సంక్షేమ బోర్డు నిర్వహణకు ప్రత్యేక అధికారిని నియమించాలని, స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుంచి 5 లక్షల రూపాయలను సౌకర్యాన్ని నామమాత్రపు వడ్డీతో అందించాలని కార్మికులందరికి 8 గంటల పని విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. ఈ ధర్నాలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు బండారి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అనుమల్ల మల్లారెడ్డి, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు యు శ్రీనివాస్, ఎలకపెల్లి చంద్రయ్య, జగదీష్, రవి, రాజు, సంపత్, సమ్మయ్య, లక్ష్మన్, ఓబులేష్, పాల్గొన్నారు.

జైలు ఉత్పత్తుల విక్రయానికి డీలర్‌షిప్ దరఖాస్తుల అహ్వానం

కరీంనగర్ క్రైం : వరంగల్, కరీంనగర్ జిల్లా జైలులో ఖైదీలు ఉత్పత్తి చేస్తున్న వివిధ రకాల వస్తువులు, ఫర్నిచర్‌ల విక్రయాల కోసం డీర్‌షిప్ కావాలనే ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కరీంనగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్ ఎన్ శివకుమార్‌గౌడ్ పేర్కొన్నారు. జైలులో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్, కరీంనగర్, ఇతర జైలులో ఉత్పత్తి అవుతున్న బెడ్‌షీట్స్, టవల్స్, డోర్‌మ్యాట్, కర్టెన్స్, టేబుల్, కుర్చీ, బెడ్స్, బీరువా వంటివి విక్రయించటానికి కరీంనగర్ పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో డీలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ జిల్లా జైలులో ఒక సైకాలజీ పోస్టు కోసం అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పిజి అర్హత కలిగిన వారు కాంటాక్ట్ పద్దతిలో సైకాలజిస్ట్‌గా జైలులో పనిచేయటానికి తరఖాస్తు చేసుకుంటే హైదరా బాద్‌లో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వేతనం 12 వేల నుంచి 15 వేల వరకు ఉంటుదంని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు విశేష స్పందన

● కరీంనగర్, సిరిసిల్లల నుంచి 50 జట్లు హాజరు



కబడ్డీ ఆడుతున్న బాలికలు



కబడ్డీ ఆడుతున్న బాలురు

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా స్థాయి జూనియర్ కళాశాలల అండర్ 19 ఎస్‌జిఎఫ్ కబడ్డీ పోటీ లకు విశేష స్పందన లభించింది. బుధవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి 34 బాలుర, 16 బాలికల జట్లు హాజరైనాయి. ఉదయం బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె రవీందర్‌రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. అనంతరం బాల బాలికలకు వేరు వేరుగా కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఈ నాగేశ్వర్‌రావుతో పాటు పీడీలు వెంకట్‌రెడ్డి, స్వరూప, ఎం నారాయణ, మాడల్ పాఠశాలల పీడీలు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల విజేతలు చింతకకుంట, జమ్మికుంట

జిల్లా స్థాయి జూనియర్ కళాశాల అండర్-19 ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీల విజేతలుగా బాలుర విభాగంలో జీజెసీ జమ్మికుంట (ప్రధమ), టిఎస్ మాడల్ స్కూల్ సైదాపూర్ (ద్వితీయ)నిలిచాయి. బాలికలవిభాగంలో టీఎస్‌డబ్ల్యుఆర్‌జెసీ చింతకుంట (ప్రధమ), సహస్ర జూనియర్ కళాశాల (ద్వితీయ) స్థానాలను సాధించాయి. సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో ఆర్ట్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అతిథిగా హాజరై బహుమతి ప్రదానంచేశారు.

కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గణేశ్‌నగర్: మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పెద్దపల్లి జిల్లాలో రాఘవాపూర్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు గురించి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో తమ తమ అభిప్రాయాలను తెలపడానికి భూనిర్వాసితులు, మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకోడం అన్యాయమని ఆరెపల్లి మోహన్ విమర్శించారు.

సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని ప్రశ్నించే అందరిని కేసీఆర్ పోలీసులచే కట్టడి చేయిస్తూ రజాకర్ల మాదిరిగా ప్రవర్తిస్తున్నాడని ప్రజలు తగిన విధంగా బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గందె మాధవి మహేశ్, దిండిగాల మధు, ఉప్పరి రవి, చెర్ల పద్మ, రహమత్ హుస్సేన్, ముల్కల ప్రవీణ్, వి అంజన్‌కుమార్, సిహెచ్ అజిత్ రావు, జొన్నల రమేశ్, పడిశెట్టి భూమయ్య, కె ప్రమోదరావు, బాసెట్టి కిషన్, బొబ్బిలి విక్టర్, అబ్దుల్ రహమాన్, నిహల్ హైమద్, వీర దేవేందర్ పటేల్, మూల కృష్ణారెడ్డి, హైమద్, పోతారపు సురేందర్, నదీం, ఎర్ర శ్రీనివాస్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

డీఈవో ఏకపక్ష నిర్ణయాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కరీంనగర్ టౌన్: జిల్లా విద్యాశాఖాధికారి పి.రాజీవ్ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఆయనపై చర్య తీసుకోవాలని జిల్లా ఉపాధ్యాయ సంఘాలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బుధవారం ఉపాధ్యాయ సంఘాల నేతలు జాలి మహేందర్‌రెడ్డి (పీఆర్‌టీయుటీఎస్), కటకం రమేశ్ (ఎస్‌టీయుటిఎస్),జి. అశోక్ (టీఎస్‌యుటీఎఫ్), మానేటి ప్రతాపరెడ్డి (టీఆర్‌టీఎఫ్), సిహెచ్.ప్రద్యుమ్నకుమార్ (టీఎస్‌జీహెచ్‌ఎంఎ), పి.వేణుగోపాల్‌రావు (పీఆర్‌టీయు-టి), వైరాగ్యం ప్రభాకర్ (ఆర్‌యుపీపీ), కోహెడ చంద్రమౌళి (డీటీఎఫ్), సంగం రాజమౌళి (టీడీటీఎఫ్), మేడి చంద్రయ్య (టీఆర్‌టీఎఫ్),. గాజుల రవీందర్ (జీటీఎ), అం బటి వేణుకుమార్ (టీపీయుఎస్), కడారి రవి, ఖాజానసీరొద్దీన్, ఎం.ఎ.ఖాద్రీ, ఎం.తిరుపతిరెడ్డి, ప్రభాకర్‌రావు, ఆర్.రమణారెడ్డి, కె.కుమారస్వామి, పి.రమేశ్‌రెడ్డిలు కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఈవో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడం, గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం వాటిల్లచేయడం, నిధుల దుర్వినియోగాన్ని కప్పిపుచ్చడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

అర్బన్ బ్యాంకు సభ్యులకు గుర్తింపు కార్డుల జారీ : సీఈవో

కరీంనగర్ టౌన్: బ్యాలెట్ పద్ధతిలో సెప్టెంబర్ 14న నిర్వహించే అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా సభ్యత్వ న మోదు గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నట్లు ఆ బ్యాంకు ఇన్‌చార్జి సీఈవో మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ సర్పరాజ్ అహ్మద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జె.మాధవరావును ఎన్నికల అధికారిగా నియమించారని తెలిపారు. బ్యాంకు సభ్యులు గుర్తింపు కార్డులను తీసుకునేందుకు ఒక ఫొటో, ఆధార్‌కార్డు జిరాక్సు కాపీతో సెప్టెంబర్ 13వ తేదీలోగా బ్యాంకుకు రావాలని సూచించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : మేయర్

కరీంనగర్ టౌన్: మున్సిపల్ సాధారణ నిధుల తోపాటు వివిధ పథకాల ద్వారా మంజూరయ్యే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ బల్దియా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులపై బుధవారం ఆయన తన ఛాంబర్‌లో కమిషనర్ కె.శశాంకతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగకు ముందస్తు ఏర్పాట్లు చేయడంలో ఎందుకు జాప్యం చేశారని ప్రశ్నించారు. నిధులు వెచ్చిస్తూ పనులు చేస్తున్నప్పటికీ సకాలంలో చేయకపోవడంతో ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్నాయని, ఇకపై అలా జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పనులు వేగంగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్ఈ, ఈఈ, డీఈఈ, ఏఈఈలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రవీందర్ సింగ్

జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు


జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్: జాతీయస్థాయి అండర్-19 త్రోబాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపికయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని మాండ్యలో 24 నుంచి 27 వరకు జరిగే పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికైనారని జిల్లా త్రోబాల్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పొనుగంటి శ్రీనివాసరావు, జి శ్రీనివాస్‌లు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఎ సాగర్(నగునూర్), ప్రత్యూష(కరీంనగర్), పి ధనుష్(అల్గునూర్) ఎంపికైనారని తెలిపారు. వారిని జిల్లా త్రోబాల్ సంఘ బాధ్యులు బాసరవేని లక్ష్మన్, ప్రభాకర్, తిరుపతిరావు, శ్రీనివాస్, కృష్ణ, జిల్లా ఒలంపిక్ సంఘ బాధ్యులు అభినందించారు.

నోట్ పుస్తకాల పంపిణీ

టవర్‌సర్కిల్: హోమ్ స్వచ్ఛంద సంస్థను స్థాపించి 3 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నగరంలోని నియో హెల్పింగ్ హ్యాండ్స్‌లోని అనాథ పిల్లలకు నోట్ పుస్తకాలు, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు ధనపురి సాగర్ మాట్లాడారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించి పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ కృషి చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సభ్యులు కె శ్రీనివాస్, శ్రీనాథ్ రెడ్డి, జె సతీష్‌కుమార్, ఎం దయాలు, కె వేణుగోపాల్‌శర్మ, టి మధు, ఎం మనోజ్‌కుమార్, గిరిధర్ ముందడా, జశ్వంత్‌సింగ్, మునిగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐవో ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్

కరీంనగర్ కల్చరల్: స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జిల్లాశాఖ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐవో తెలంగాణ అధ్యక్షుడు మాట్లాడుతూ గోరక్షక దళాలు అమాయకులను చంపుతున్నాయని ఇదే పంథాలను నాజీలు యూదులపై కొనసాగించారని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కలీమ్ అహ్మద్, ప్రొఫెసర్ హమీరా మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, పీడీఎస్‌యూ మహేశ్, తెలంగాణ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సందీప్, ఎస్ఐవో నగర కార్యదర్శులు అక్రం సిద్దిఖీ, జన్నాద్, మాజిద్, సభ్యులు పాల్గొన్నారు.

కరాటే అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా రాజిరెడ్డి


రాజిరెడ్డికి నియామకపు పత్రాన్ని అందిస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్

కరీంనగర్ స్పోర్ట్స్: కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా న్యాయవాది, సీనియర్ కరాటే మాస్టర్ గౌరు రాజిరెడ్డి నియామకమయ్యారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హైదరాబాద్‌లో నియామక ఉత్తర్వులను రాజిరెడ్డికి అందించారు. గతంలో రాజిరెడ్డి ఆస్మా జిల్లా కార్యదర్శిగా రెండు సంవత్సరాలు పదవులు నిర్వహించారు. ఈ అసోసియేషన్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం కావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్మెడ లక్ష్మినర్సింహరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వసంత్‌కుమార్, కోశాధికారి రామస్వామి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి జనార్దన్ రెడ్డి, షోటోకాన్ ఫెడరేషన్, సీఎస్‌కెఐ ఇండియా చీఫ్‌లు గణేశ్, ఈ శ్రీనివాస్‌లు అభినందించారు.

మార్కెట్లోకి బజాజ్ సిటీ 100 ఈఎస్ విడుదల


బైక్‌ను అందజేస్తున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్

గణేశ్‌నగర్: స్టాండర్డ్ బజాజ్ కరీంనగర్ వారు మార్కెట్‌లోకి సెల్ఫ్ స్టార్ట్‌తో సరికొత్త మోడల్‌తో బజాజ్ సిటీ 100 ఈఎస్ బైక్ బుధవారం కరీంనగర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి రజనీదేవి, స్టాండర్డ్ బజాజ్ మేనేజింగ్ పార్ట్నర్ ఎ చందర్‌లు విడుదల చేశారు. మొదటి వెహికిల్ కీ ని కస్టమర్ చేగుర్తికి చెందిన ఇ చంద్రమోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ నూతనంగా రిలీజ్ అయిన బజాజ్ సిటీ 100 ఈఎస్ బైక్‌ను అన్ని ఫీచర్స్‌తో కస్టమర్లు కోరుకున్న విధంగా తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో కస్టమర్‌తోపాటు సంస్థ నిర్వాహకులు, డీలర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్గత విభేదాలతో అభివృద్ధికి నోచుకోని స్మార్ట్‌సిటీ

● గుడికందుల సత్యం

టవర్‌సర్కిల్: టీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలవల్ల కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. బుధవారం నగరంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్ సిటీలో భాగంగా కరీంనగర్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంవత్సరానికి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరవు తున్నాయన్నారు. అవినీతికి తావు లేకుండా మున్సిపల్ ఇంజనీర్లు, డీఈ, ఆర్‌అండ్‌బీ అధికారులతో పనులు చేయిస్తూ స్మార్ట్ సిటీగా నగరాన్ని అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు వసీం అహ్మద్, ఎండీ అబ్దుల్లా, మగ్దుం అలీ, జావీద్, అనిల్ పాల్గొన్నారు.

'మహిళల ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలి'

సుభాష్‌నగర్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న మండల స్థాయి మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడారు. కలెక్టరేట్ ఎదుట మండల స్థాయి ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం 8వ రోజుకు చేరింది. సమ్మెలో కార్యదర్శి స్రవంతి, కోశాధికారి శివకృష్ణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వేముల కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వం శరీరానికి.. సంకల్పానికి కాదు..


సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తున్న అంధకళాకారులు

గణేశ్‌నగర్: అంధత్వం అనేది శరీరానికి సంకల్పానికి కాదని వివేకానంద ఆర్గనైజేషన్ ఫర్ బ్లైండ్ పీపుల్ ఆఫ్ విశాఖపట్నం కళాకారులు బుధవారం ఎస్‌వీజేసీ, జాన్సన్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో చేపట్టిన సంకల్పం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో 8 మంది అంధులు పాల్గొని వారిలో ఉన్నటువంటి వివిధ కళారూపాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అభినందనీయమని కళాశాల యజమాన్యం అభినందించారు. వివేకానంద ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గవర్నర్ రెడ్డి బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌వీజేసీ కళాశాల కరస్పాండెంట్ ఉట్కూరి మహిపాల్‌రెడ్డి, జాన్సన్ గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ ముదుగంటి శారదరెడ్డి, బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ ఎంవి వరప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపల్ కాంతారావురెడ్డి, డైరెక్టర్ సింహచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నేడు..

దాశరథి, దేవులపల్లి జయంతి ఉత్సవం

కరీంనగర్ కల్చరల్: కరీంనగర్ ఫిలిం సొసైటీ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 24న ఫిలింభవన్‌లో సాయంత్రం 6 గంటలకు దాశరథి రంగాచార్య జయంతి, దేవులపల్లి రామానుజరావు శతజయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కఫిసో అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, పొన్నం రవిచంద్రలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు ముఖ్య అతిథిగా, వక్తలుగా డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, వారాల ఆనంద్ పాల్గొంటారని తెలిపారు.

డయల్ యువర్ డీఎం

టవర్‌సర్కిల్: ఆర్టీసీ కరీంనగర్ ఒకటి, రెండో డిపోల సమస్యల పరిష్కారాలకు గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని డీఎంలు మల్లేశం, లక్ష్మీధర్మలు తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలు, సలహాలు, సూచనలకు సెల్‌నెంబర్ 9959225931లో సంప్రదించాలని తెలిపారు.

కళాభారతిలో జానపద కళాజాతర

● సమాచార శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర్‌రావు

కరీంనగర్ కల్చరల్: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6 గంటలకు కళాభారతిలో జానపద కళాజాతర నిర్వహిస్తున్నామని సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు ఎన్ వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి కళాకారులచే కళాభారతి వరకు ర్యాలీ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు.

26న బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల ఎగ్జిక్యూటివ్ మీటింగ్

టవర్‌సర్కిల్: నగరంలోని భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) పెన్షనర్ల ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌ను ఫిలింభవన్‌లో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరాజం, కార్యదర్శి పి గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఆలిండియా జనరల్ సెక్రటరీ జి నటరాజన్, కోశాధికారి విఠోబన, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ కోటేశ్వర్‌రావులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

హుజూరాబాద్: పట్టణంలోని మంత్రి ఈటల రాజేందర్ నివాసంలో బుధవారం 25మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను హుజూరాబాద్ నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు బండ శ్రీనివాస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి రమేష్‌గౌడ్, బీమగోని సురేష్, ముత్యంరాజు, కిషన్, చింత శ్రీనివాస్, గోస్కుల చందు, సంజీవ్, రమేష్, పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల ధర్నా

హుజూరాబాద్ టౌన్: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని ఆరోపిస్తూ హుజూరాబాద్ పోస్టాఫీసు ముందు పోస్టల్ ఉద్యోగులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు మాట్లాడుతూ తపాలా శాఖలోని అన్ని రకాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ జీడీఎస్ రిపోర్ట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజమౌళి, వేణుగోపాల్, అక్షిత్‌రెడ్డి, సమ్మయ్య, రామరాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల ఉచిత పంపిణీ

హుజూరాబాద్ టౌన్: వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలోని వాసవి క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ కొమురవెల్లి రఘువీర్ ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతుగా ఇం టింటికి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చందా గాంధీ, చోల్లేటి రాజన్న, కొమురవెల్లి విజయ్‌కుమార్, కొమురవెల్లి హరిప్రసాద్, గంగిశెట్టి ప్రభాకర్, యాంసాని శశిధర్, కొమురవెల్లి సంతోష్, చొక్కారపు శ్రీనివాస్, భూపతి హరిబాబు, శీల రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

తప్పుడు ఫలితాలు చూపించిన బ్రీత్ అనలైజర్

హుజూరాబాద్ టౌన్: ఎలాంటి మద్యం, మత్తు పదార్థాలు సేవించకుండానే మద్యం సేవించినట్లుగా తప్పుడు ఫలితాలను బ్రీతింగ్ అనలైజర్ చూపిస్తుందని ఆర్టీసీ డ్రైవర్ జి శ్రీనివాస్ ఆరోపించారు.24 సంవత్సరాలుగా హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా తాను పని చేస్తున్నానని, బుధవారం తనకు డ్యూటీ లేకున్నా అధికారుల ఒత్తిడి మేరకు డ్యూటీ చేద్దామని డిపోకు వస్తే తనకు బ్రీతింగ్ అనలైజర్ టెస్ట్ నిర్వహించారన్నారు.తాను ఎలాంటి మ ద్యం సేవించకున్న అందులో 342 పాయింట్లు చూపించిందన్నారు. నేను తాగుడు మానివేసి పది సంవత్సరాలు అవుతుందని, బీపీ, షుగర్ ఉండడంతో మందులు వాడుతున్నానన్నారు.తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం జరిగిందని, దీనిపై నిజనిర్ధారణ చేయాలని డిమాండ్ చేశారు.

బజాజ్ సీటీ-100ను ప్రారంభించిన చైర్మన్

హుజూరాబాద్ టౌన్: పట్టణంలోని మహాలక్ష్మి మోటార్స్ బజాజ్ షోరూంలో బుధవారం నూతనంగా ఇటీవల విడుదలైన ఎలక్ట్రానిక్ స్టార్ట్ బజాజ్ సిటి100ను నగరపంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా కొనుగోలు చేసిన వ్యక్తికి మోటార్ సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, బజాజ్ షోరూం యజమాని ఈదులకంటి రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్, కపిల్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో...

హుజూరాబాద్ రోడ్డులో గల బజాజ్ షోరూం లో బజాజ్ సిటి-100 సెల్ఫ్ స్టాటర్ న్యూ మోడల్ బైక్‌ను పట్టణ సీఐ పింగిలి ప్రశాంత్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. నూతన బైక్‌ను రోడ్డుపై ఒక ట్రాయల్ కూడా చేశారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలో ఉండడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు చిన్నాల కార్తిక్, చిన్నాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో తాళం చెవిని అందజేస్తున్న చైర్మన్ విజయ్‌కుమార్, జమ్మికుంటలో బైక్ ప్రారంభిస్తున్న సీఐ ప్రశాంత్‌రెడ్డి

మూగబోయిన '108'



- **ఐదు రోజులగా కానరాని వాహనం**
- **ప్రమాదం జరిగితే ప్రాణాలు హరి**

జమ్మికుంట: జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లో 108 సైరన్ మూగపోయింది. ఐదు రోజులుగా ఈ ప్రాంతంలో సేవలు నిలిచిపోయాయి. ఐదు రో జుల క్రితం ఓదెల మండలంలో టీకా వికటించి ఓ చిన్నారి అస్వస్థతకు గురైంది. సదరు చిన్నారిని హైద్రాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో చేర్పించాల్సి ఉంది. అక్కడి వాహనం కండీషన్ సరిగ్గా లేకపోవడంతో జమ్మికుంట 108వాహనాన్ని పంపించారు. హైద్రాబాద్ నుంచి తిరిగి వచ్చే క్రమంలో వాహనం క్లచ్ ప్లేట్లు పోయాయి. దీంతో అక్కడి మెకానిక్ షెడ్లోనే ఉంచారు. ఐదు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు సంబంధిత అధికారుల్లో స్పందన కరువైంది. ఈ ప్రాంతంలో ఇటీవల రొడ్డు ప్రమాదాలు జరిగి తీవ్ర గాయాలపాలైన సందర్భంలో పలువురు 108కు ఫోన్ చేస్తే వాహనం లేదని, వీణవంక మండలకు చెందిన వాహనాన్ని పంపిస్తామని బదులు ఇస్తున్నారు. అక్కడి నుంచి 108 వాహనం వచ్చే లోపల ప్రమాదానికి గురైన వారి ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుంది. చుట్టూ వంద గ్రామాలకు కేంద్రంగా ఉన్న జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు 108సేవలు నిలిచి పోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పందించి 108 వాహనం సేవలు పునరుద్దరించేలా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

'అంబేద్కర్‌ను అవమానపరిస్తే నాలుక కోస్తాం'

ఇల్లందకుంట: అంబేద్కర్‌ను అవమానపరిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుకను కోస్తామని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రామ్మూర్తి అన్నారు. హైద్రాబాద్‌లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు సభలో భాగ్యరెడ్డివర్మను కొనియాడి, అంబేద్కర్‌ను అవమానపరచడాన్ని నిరసిస్తూ బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కొనియాడుతుంటే కేసీఆర్ మాత్రం దళితులను అవమానపరచడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మహేందర్, మం డల శాఖ అధ్యక్షుడు కోడేం శ్రీనివాస్, నాయకులు కోడేం రాజు, సారంగపాణి, ఓదెలు, మోహన్, చిరంజీవి, పెంచలయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

సైదాపూర్: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులతో పాటు కళాశాల ఉపాధ్యాయులు ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యానారాయణాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినప్పుడే వారిలో సృజనాతక్మత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, కళాశాల లెక్చరర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వినాయక విగ్రహాల కొనుగోళ్లు

హుజూరాబాద్ టౌన్: ఈ నెల 25న వినాయక చవితిని పురస్కరించుకొని భక్తులు వినాయక విగ్రహాలను కొనుగోళ్లు చేస్తున్నారు. మార్కెట్లో రూ.50 నుంచి రూ. 10వేల వరకు విగ్రహాల ధరలు ఉండగా ఎవరి శక్తి మేరకు వారు కొనుగోళ్లు చేస్తున్నారు. ఇళ్లల్లో ప్రతిష్టించి పూజించే వారు రూ. వెయ్యిలోపు విగ్రహాలను కొనుగోలు చేస్తుండగా ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసి వాడవాడలా ప్రతిష్టించే కమిటీలు రూ. వెయ్యి నుంచి ఆపై ధరలలో కొనుగోళ్లు చేస్తున్నారు. హుజూరాబాద్‌లో విగ్రహాలను రాజస్థాన్ నుంచి వచ్చిన వారు తయారు చేసి విక్రయిస్తుండగా మరికొందరు వ్యాపారులు చిన్నచిన్న విగ్రహాలను వేరే ప్రాంతం నుంచి కొనుగోలు చేసి ఇక్కడ విక్రయిస్తున్నారు. హుజూరాబాద్ మండలంలోని గ్రామాలే కాకుండా చుట్టూ పక్కల మండలాలకు చెందిన వారు కూడా ఇక్కడ విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.



విగ్రహాలు కొనుగోలు చేస్తున్న భక్తులు

'విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు'

హుజూరాబాద్: విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జీ టేకుల శ్రావణ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందనడానికి నిదర్శనామన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ నిరుద్యోగులకు ఇదిగో నోటిఫికేషన్లు అదిగో నోటిఫికేషన్లు అని జాప్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయిచరణ్, తిప్పారపు శివ, పెండ్యాల శరత్, పిన్‌రెడ్డి దేవేందర్‌రెడ్డి, గుండేటి వంశీ, పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

జమ్మికుంట రూరల్: పట్టణంలో మట్టి వినాయకులను ప్రతిష్టించాలని కోరుతూ సువిధాన్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం పలు కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే నష్టాలు, జల కాలుష్యం వల్ల మనుషులకు వ్యాధులను విద్యార్థులకు వివరించారు. పట్టణంలోని ప్రతి దుకాణంలో కరపత్రం పంపిణీ చేశారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

సైదాపూర్: మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం జడ్పీసీఈవో పద్మజారాణి ఆకస్మీక తనిఖీ చేశారు. ఆమె రికార్డులను పరిశీలించి, అధికారుల పని తీరును అడిగి తెలుసుకున్నారు. మండల పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ భవనాన్ని మరమ్మతులు చేస్తుండగా దానిని పరిశీలించారు. కార్యాలయంలో అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అమరేందర్‌రాజు, ఈవోపీఆర్‌డీ వినోద, పర్యవేక్షకుడు వేణుమాధవ్, సీనియర్ సహాయకులు రవీందర్, ఎంసీవో భిక్షపతి, సిబ్బంది సాగర్ తదితరులున్నారు.

ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లకు శిక్షణ

హుజూరాబాద్ రూరల్: మండలంలోని ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లు హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు హాజరయ్యారు. వీరికి హెర్బల్ ప్రొడక్ట్స్‌పై, చట్టాలపై, పంచాయతీరాజ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ మూడు రోజుల పాటు ఉంటుందని వారు తెలిపారు. శిక్షణలో కందుగుల సర్పంచ్ ఇమ్మడి సుగుణ, కాట్రపల్లి సర్పంచ్ తొగరు భిక్షపతి, శాలపల్లి-ఇందిరానగర్ సర్పంచ్ సిరిమల్లె రాజు, పెద్దపాపయ్యపల్లె సర్పంచ్ రాధలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేయించాలి

- **జడ్పీటీసీ బిల్ల వెంకట్‌రెడ్డి**

సైదాపూర్: ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎమ్మార్ టీకాలను వేయించాలని జడ్పీటీసీ బిల్ల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెన్నెంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మార్ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల వయస్సు నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలందరికి ఖచ్చితంగా వేయించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల రాజిరెడ్డి, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

జమ్మికుంట: మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ నాయకులు మొలుగు దిలీప్ ఆధ్వర్యంలో స్థానిక మురళీ థియేటర్ సమీపంలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు చిన్నాల శ్రీకాంత్, వేయిగండ్ల ఆశోక్, గడ్డం దీక్షిత్, పాతకాల రమేష్, అఖిల్, వంశీ, హరీష్, శేఖర్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

పీజీ మొదటి విడత ప్రవేశాల గడువు తేదీ పొడిగింపు

కరీంనగర్ టౌన్: కాకతీయ, శాతవాహన విశ్వ విద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో మొదటి విడతలో పీజీ కోర్సుల ప్రవేశానికి వెబ్ ఐచ్ఛికాల ద్వారా సీట్లు పొందిన అభ్యర్థులు ఆయా కళాశాలల్లో చేరేందుకు 26వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కాకతీయ విశ్వ విద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై వెంకయ్య తెలిపారని స్థానిక శ్రీచైతన్య పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సదాశివశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమర్పించని వారు 26వ తేదీ లోపు సమర్పించాలని తెలిపారు.

ట్రిపుల్ తాలక్ నిషేధంపై హర్షం



సంబరాలు చేసుకుంటున్న బీజేపీ నాయకురాళ్లు, మైనార్టీలు

గణేశ్‌నగర్: బీజేపీ జిల్లా మహిళా మోర్చా, మైనార్టీ మోర్చా విభాగాల ఆధ్వర్యంలో ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు నిషేధం విధించినందుకు నగరంలోని తెలంగాణ చౌక్‌లో సంబరాలు జరుపుతూ బుధవారం స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు రాపర్తి విజయ మాట్లాడారు. తలాక్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీర్పు త్వరగా రావడానికి దోహద పడిందని తెలిపారు. మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ బషీరోద్దీన్ మాట్లాడారు.కార్యక్రమంలో మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆతిఫ్, ఉపాధ్యక్షుడు సాజిద్, అధికార ప్రతినిధి మహ్మద్ ఖలీమొద్దీన్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షురాలు గాజుల స్వప్న, కార్యదర్శి గంట సుశీల, బీజెవైఎం జిల్లా కార్యదర్శి కాల్వ పూర్ణచందర్ రెడ్డి, యువమోర్చా నాయకులు మునిగంటి కుమార్, కోమటిరెడ్డి అశోక్‌రెడ్డి, రఘు, కోటేశ్వర్, వినిత్, మహిళా నాయకకులు అమేదాబేగం, జరీనా, హసినా, సమీనా, ఆమీనా, యుసఫ్‌బీ, నాయకులు పాషా, ముస్తప, తదితరులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛ’ ఆటోలకు దరఖాస్తుల స్వీకరణ

కరీంనగర్ టౌన్: నగరంలో ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించేందుకు అర్హత, ఆసక్తికలిగిన 21 నుంచి 50 సంవత్సరాలలోపు అభ్యర్థుల నుంచి నగరపాలక సంస్థ స్వచ్ఛ ఆటోస్ డ్రైవర్ కమ్ ఓనర్ పథకం కింద ఆటోలను మంజూరు చేయించేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కమిషనర్ కె.శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో, ఓటర్ గుర్తింపు కార్డు లేదా ఇతర అడ్రస్ ప్రూఫ్‌తో 28వ తేదీ వరకు నగరపాలక సంస్థలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మండపాల్లో డీజేలకు అనుమతి లేదు

కరీంనగర్ క్రైం: గణేశ్ మండపాల వద్ద డీజే సౌండ్‌లకు అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమించి డీజేలను ఉపయోగిస్తే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ ఏసీపీ జె రామారావు ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిమజ్జనం రోజున కూడా డీజేలు ఉపయోగించరాదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే గణేశ్ మండపాల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఆర్యవైశ్య మెరిట్ విద్యార్థినికి ‘ఐవీఎఫ్’ చేయూత



నిహారికకు ఆర్థికసాయం అందిస్తున్న నగునూరి శేఖర్

కరీంనగర్ టౌన్: ఎంఫార్మసీ పీజీ సెట్‌లో 314 ర్యాంకు సాధించిన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన పేద విద్యార్థిని కొత్త నిహారిక ఉన్నత చదువును అభ్యసించేందుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లాశాఖ ఆర్థిక సాయం అందించి చేయూత నిచ్చింది. కరీంనగర్‌కు చెందిన కొత్త నిహారిక ఎంఫార్మసీ పీజీ సెట్‌లో 314 ర్యాంకు సాధించగా ఆమెకు హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో ఎంఫార్మసీ సీటు కేటాయించారు. నిహారిక తండ్రి కొత్త రమేశ్ చనిపోగా, ఆమె తల్లి సంధ్యారాణి గృహిణి, సోదరుడు కొత్త సాయిచంద్ర బీటెక్ ఫైనల్ ఈయర్ చదువుతున్నాడు. ప్రభుత్వ నిర్ణయించిన మేరకు ఫీజు చెల్లించేందుకు కూడా ఆమె కుటుంబానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఐవీఎఫ్ రాష్ట్ర నాయకుడు నాగమల్ల మధుసూధన్, ఎవి మల్లికార్జున్‌ను ఆమె సోదరుడు కొత్త రమేశ్ సంప్రదించి ఆర్థిక సాయాన్ని అందించాలని కోరారు. వారు వెంటనే స్పందించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ జిల్లా ముఖ్యసలహాదారుడు నగునూరి శేఖర్ చేతుల మీదుగా నిహారికకు అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ వైశ్య కుటుంబాల్లో అనేక మంది పేదలున్నారని, అలాంటి కుటుంబం లోని మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించి ఉన్నత చదవులకు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజవాడ ఆంజనేయులు, కోశాధికారి గుండ చంద్రమౌళి, జిల్లా నాయకులు మంచాల సుధాకర్, మల్యాల రమణయ్య, మాడూరి కృష్ణమూర్తి, తొడుపునూరి రాకేశ్, గంప జగన్, చింతకింది వేణు, సముద్రాల వేణువర్మ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి



మట్టి వినాయకులను తయారు చిన్నారులు,



మట్టి వినాయకులతో తయారు చిన్నారులు,

కరీంనగర్ కల్చరల్: చిట్టి చిట్టి చేతులతో చిన్నారులు మట్టి గణపతులను తయారు చేశారు. వాటిని ప్రదర్శించి ప్రశంసలందుకున్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలంటూ పిలుపునిచ్చారు. బుధవారం భగత్‌నగర్‌లోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో చిన్నారులు ఉపాధ్యాయుల సారథ్యంలో విభిన్న రూపాల్లో మట్టి గణపతులను తయారు చేసి ప్రదర్శించారు. సంస్థల చైర్మన్ సౌగాని కొంరయ్య విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ఎఓ తుంగాని సంపత్, ప్రిన్సిపల్ సరిత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్ధార్థలో మట్టి విగ్రహాల తయారీ

కరీంనగర్ కల్చరల్: భగత్‌నగర్‌లోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేశారు. అకాడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడారు. డైరెక్టర్లు దాసరి శ్రీనివాస్ రెడ్డి, దాసరి జగత్‌పాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పంపిణీ చేయాలి

కరీంనగర్ కల్చరల్: జీహెచ్‌ఎంసీ మాదిరిగానే కరీంనగర్ కార్పొరేషన్‌వారు కూడా మట్టి గణపతులను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని హిందూ జనజాగృతి సమితి నగర సమన్వయకర్త సత్యనారాయణాచారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవరాత్రుల్లో పోలీసులు, ఇతర అధికారులు అనవసర ఆంక్షలు విధించకూడదని విజ్ఞప్తి చేశారు. అటు ప్రజలు కూడా ప్రశాంత వాతావరణంలో మట్టి గణపతులను పెట్టుకొని పూజించి తరించాలని కోరారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

టవర్‌సర్కిల్: నగరంలోని గాంధీరోడ్‌లో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బుధవారం మట్టి గణపతి విగ్రహాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కంపెనీ జిల్లా మేనేజర్ నవీన్‌కుమార్, డీలర్లు పెద్ది లక్ష్మినారాయణ, ఆవునూరి శ్రీనివాస్, రమేశ్, రాజేందర్, రవి, ఆవునూరి వరప్రసాద్, కంపెనీ ప్రతినిధులు సదయ్య, సతీష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో మట్టి గణపతిపై అవగాహన

కరీంనగర్ టౌన్: అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్ట్సలో నిర్వహించిన మట్టి గణపతిల వాడకం అవగాహన సదస్సును ప్రారంభించారు. అనంతరం మట్టి గణపతుల వాడకం గురించి రూపొందించిన ప్రత్యేక దృశ్యమాలికను విద్యా సంస్థల అధినేత వి నరేందర్‌రెడ్డి విడుదల చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ఒక వరం

● జిల్లా విద్యాశాఖాధికారి పి రాజీవ్

కరీంనగర్ టౌన్: రెగ్యులర్‌గా టెన్త్, ఇంటర్ చదవలేని వారికి ఓపెన్ టెన్త్, ఇంటర్ ఒక వరం లాంటిదని జిల్లా విద్యాశాఖాధికారి పెగుడ రాజీవ్ అన్నారు. నగరంలోని ముకరంపుర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాలోని ఓపెన్ స్కూల్ ఏఐ కో-ఆర్డినేటర్ల ఒరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర పరిశీలకులు సీహెచ్ వెంకటేశ్వర్‌రావు, జిల్లా కో-ఆర్డినేటర్ తోట రాజయ్య, ఏఐ కో-ఆర్డినేటర్లు బి రఘుకిశోర్, భూపతి, గంగారెడ్డి, మురళీనాయక్, డి తిరుపతి, విష్ణుమూర్తి, సుధాకర్ రెడ్డి, బాపురెడ్డి, కె శ్రీనివాస్, సుభాష్ పాల్గొన్నారు.

16 మంది మందుబాబులకు జైలుశిక్ష, జరిమానా

కరీంనగర్ క్రైం: మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసుల్లో 16 మంది మందుబాబులకు బుధవారం కరీంనగర్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్(పీసీఆర్) ఎం రాజు జైలుశిక్ష, జరిమానాలు విధిస్తూ తీర్పునిచ్చారు. సీపీ ఆదేశాలతో కరీంనగర్ పట్టణ, రూరల్, ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. పట్టుబడిన 16 మందిలో కొలనూర్‌కు చెందిన కొల్లూరి సంపత్‌కు ఐదు రోజులు, దూమాలకు చెందిన గుర్రం ఎల్లయ్య, కొండపల్కలకు చెందిన సీపెల్లి సతీశ్‌లకు రెండు రోజుల జైలుశిక్ష, జరిమానా విధించారు. 13 మందికి 26,800 రూపాయల జరిమానా విధించారు.

కరీంనగర్ పారమితలో ఘనంగా స్వాగతోత్సవం

కరీంనగర్ కల్చరల్: స్థానిక మంకమ్మతోట పొన్నం కాంప్లెక్స్ పారమిత రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పిరమిడ్స్, నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు మాట్లాడుతూ అందరు ఐకమత్యంగా ఉంటూచక్కగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, వినోద్‌రావు, రశ్మిత, రాకేష్, ప్రిన్సిపాల్ ఎం శ్రీకర్, వైస్ ప్రిన్సిపాల్ ఎంపి తివారి, కో ఆర్డినేటర్స్ అరుణ, హేమ, శ్రీలత, హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

సుభాష్‌నగర్: శివసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం గోరక్షణ పోరాటంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కో-ఆర్డినేటర్ దిలీప్ తమ్మల్ ముఖ్య అతిథిగా హాజరై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గోరక్ష చట్టాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ వేణుప్రసాద్, రాష్ట్ర సంయుక్త కో-ఆర్డినేటర్ వెంకటేశ్, బాత్‌రాజ్, దామెర కృష్ణ, మహేందర్, నవీన్, నాగరాజు, ఓంకార్, శివాజీ, సాయి, సాయికిరణ్, సతీష్, ప్రవీణ్, గోవింద్, క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

సుభాష్‌నగంర్: పార్టీ సభ్యత్వ నపమోదును పూర్తి చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కె రాజేందర్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మూడు రాష్ట్రాల కో-ఆర్డినేటర్ ఉపాసక్ 29న జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 10న మాయావతి నాగ్‌పూర్ బహిరంగ సభలో పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశంలో మంద బాలయ్య, నల్లాల రాజేందర్, దొడ్డి సమ్మయ్య, బొడ్డు నాగరాజు, పాతర్ల రాజు, బోయిన బాబు, కోయెడ సమ్మయ్య, పుల్ల భిక్షపతి, గాజుల రాజు, కట్ట రాజన్న, ఎలగందుల ప్రభాకర్, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణపై అలసత్వం





శుభ్రం చేయని మైదానంలో ఆడుతున్న విద్యార్థులు, పొదల పక్కనే సేద తీరుతున్న విద్యార్థులు

- మైదానం కూడా శుభ్రం చేయని వైనం
- తూతూమంత్రంగా పోటీల నిర్వహణ

తిమ్మాపూర్: వివిధ పథకాలకు, అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడలపై మాత్రం సవితి తల్లి ప్రేమ చూపిస్తోంది. ప్రతి ఏటా నిర్వహించే పాఠశాలల క్రీడలకు నిధుల కేటాయింపు ఏ మాత్రం చేస్తున్నారో తెలియడం లేదు. చివరికి పాఠశాలల్లో క్రీడలకు మైదానం శుభ్రం చేయడం, క్రీడాకారులకు మౌలిక వసతులు కూడా కల్పించడం లేదు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వాహకులకు, విద్యార్థులకు శాపంగా మారాయి.

మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నారు. క్రీడల నిర్వహణకు ముందుగానే మైదానం సిద్ధం చేసుకోవాల్సి ఉండగా నిధుల కొరతతో శుభ్రం చేయించలేక పోయామని నిర్వాహకులు చెబుతున్నారు. అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు మండల స్థాయిలో నిర్వహిస్తారు. దాదాపు 350కి పైగా విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడానికి ఎల్ఎండీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. మైదానం శుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు చాలా అవస్థలకు గురయ్యారు. కాళ్లకు ముళ్లు, కంకర రాళ్లు కుచ్చుకోవడంతో ఆటల్లో సరియైన ప్రతిభ కనబర్చలేకపోతున్నామని తెలిపారు. మైదానంలో గడ్డి మెలవడంతో క్రీడ నిర్వహణకు సుద్దతో కోర్టు కూడ వేయలేని పరిస్థితి. మైదానం అంత చెట్లు పొదలతో నిండిపోయింది. విద్యార్థులు పొదల పక్కనే సేద తీరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో తమ విద్యార్థులకు కాకా వేరే వారికి భోజనం పెట్టడం కుదరదని ఆ భారం తాము మోయలేమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఎల్ఎండీ జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే భోజన సౌకర్యం ఉందని తెలిపారు. వారికి టోకెన్లు ఇచ్చి భోజనానికి పంపారు. ఆటలు పూర్తయ్యాక గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయిలో పాల్గొనడానికి తీసుకెళ్లాలన్నా, భోజనాలకు తమ జేబుల నుంచే పెట్టుకోవాలని పాఠశాలల పీఈటీలు, ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. ఈ క్రీడలను ప్రతి సంవత్సరం ఒకే చోట కాకుండా రోటేషన్ పద్ధతిలో మైదానం ఉన్న ప్రతి పాఠశాల్లో నిర్వహిస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు అంటున్నారు. ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరుతున్నారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు

మండలంలో జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడ పోటీల్లో మండల స్థాయిలో గెలుపొందిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల పోటీలకు ఎంపికైన క్రీడాకారులను మండల విద్యాశాఖాధికారి లక్ష్మన్‌రావు ప్రకటించారు. ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు.

- **కబడ్డీ అండర్-17 బాలుర జట్టు..**

పవన్, సిద్దార్థ, ఎం అనిల్, బి రాకేష్, ఎస్‌కె మన్సూర్, ఈ హరీష్, కె అన్వేష్, ఎ రాకేష్, పి సుమంత్, వై ధర్మేందర్, ఎం దేవేందర్, కె వినయ్, ఎన్ మహేశ్.

- **కబడ్డీ అండర్-14 బాలుర జట్టు..**

పి వినయ్, ఎం ప్రజ్యోత్, ఎస్ రాజేష్, కె దేవరాజ్, టి సురేష్, ఎన్ అశ్విన్, బి రాజు, ఆర్ వంశీకృష్ణ, సిహెచ్ రవి, కె శివప్రసాద్, అబిలాష్, సిహెచ్ మధుకర్, డి వెంకటేష్, ఎం అజయ్.

- **ఖోఖో అండర్-17 బాలుర జట్టు..**

వసంత్, ఎన్ సాయితేజ, కె రవితేజ, జి సందీప్, జె మురళీధర్, జి తరుణ్‌కుమార్, పి సాయిరాం, జి సతీష్, బి రాహుల్, జి మహేశ్, కె వినయ్, పి అరవింద్, ఇ వెంకటేష్, సిహెచ్ నిఖిత్‌కుమార్, డేవిడ్‌రాజు.

- **ఖోఖో అండర్-14 బాలుర జట్టు..**

వై రవిచరణ్, కె వర్దన్, జి నాని, సిహెచ్ సిద్దార్థ, వి నవతేజ్, జి రోహిత్, జె వరణితేజ, ఎన్ వికాస్, బి వెంకటేష్, ఎన్ అరవింద్, కె అజయ్, ఈ వెంకటేష్, కె అజేయ్, వి వినోద్, డి ప్రదీప్, జి అజయ్.

- **అథ్లెటిక్స్ లాంగ్‌జంప్ అండర్-17 బాలికల జట్టు**

జె గాయత్రి, ఆర్ స్మితకిరణ్, అఖిల, అండర్-14 బాలికల జట్టు బి రమ్య, ఎ హిమవర్షిత, జి అంజలి, బాలుర అండర్-17 లాంగ్‌జంప్‌లో డి గోపి, అన్వేష్, బి ప్రమోద్, షాట్‌పుట్ అండర్-17 బాలుర విభాగంలో ఎన్ మోహన్, ఎం గోవర్ధన్, ఎస్‌కె మన్‌సూర్, షాట్‌పుట్ అండర్-14 బాలికలవిభాగంలో నందిని, రోహిని, షాట్‌పుట్ అండర్-14 బాలుర విభాగంలో రాజేష్, శ్రీనివాస్.

- **వాలీబాల్ అండర్-14 బాలికల జట్టు..**

భానుశ్రీ, శ్రీజ, పి శ్రీయలక్ష్మి, జెస్సిక, మేఘన, జి సోని, టి అనిషా, సిహెచ్ వినోద, జి స్పందన.

- **కబడ్డీ అండర్-14 బాలికల జట్టు..**

బిన్, బి సహిత, ఎన్ ఇంది, జి హైమ, బి నాగలక్ష్మి, సిహెచ్ రమ్య, ఎస్ సంధ్య, కె జ్యోతి, వి అక్షయ, ఎస్ అఖిల, ఎస్ యమున.

చెరువును పరిశీలించిన ఆర్డీవో

మానకొండూర్: మండలకేంద్రంలోని పెద్దచెరువును కరీంనగర్ ఆర్డీవో రాజాగౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గణేష్ నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కట్టపై క్రేన్‌ల ఏర్పాటు, కట్టకు ఇరువైపుల బారీగేడ్లు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, బందోబస్తు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతి, తిమ్మాపూర్ సీఐ కరుణాకర్‌రావు, తహసీల్దార్ కేవీ మహేందర్, డిప్యూటీ తహసీల్దార్ కిరణకుమార్‌రెడ్డి, ఎస్సై ఇంద్రసేనారెడ్డి, వీఆర్వో నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చెరువును పరిశీలించిన ఆర్డీవో రాజాగౌడ్

తిమ్మాపూర్: మండలంలోని అల్గునూర్ శివారులోని కాకతీయ కాలువలో వినాయక నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లపై కరీంనగర్ ఆర్డీవో రాజాగౌడ్, రూరల్ ఏసీపీ తిరుపతి పర్యవేక్షించారు. నిమజ్జన ఏర్పాట్లపై తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కరుణాకర్‌రావు, ఎల్ఎండీ ఎస్సైలతో మాట్లాడారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కుమార్, ఆర్ఐ రాజు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల చోరీ

తిమ్మాపూర్: బంగారు ఆభరణాలకు పూతపూస్తామని నమ్మించి ఓ మహిళ చెవి పోగులను బుధవారం చోరీ చేశారు. బాధితురాలి వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపల్లికి చెందిన ఇనుకొండ మనెమ్మ(45) ఇంట్లో ఉండగా ఇద్దరు వ్యక్తులు ఆభరణాలు బంగారు పూత పూస్తామని నమ్మించి 3 తులాల బంగారు చెవి పోగులు ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

నేడు సీజ్ చేసిన ఇసుకకు బహిరంగ వేలం

గన్నేరువరం: రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుకకు గురువారం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ జె జయంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు 5 వేల డిపాజిట్, ప్రభుత్వ విలువ ట్రాక్టర్ ట్రిపుకు రూ. 1,770 రూపాయల పైన వేలం వేసిన వారికి షరతుల ప్రకారం ఇవ్వబడుతుందన్నారు.

రెడ్డి జాగృతి మండలస్థాయి సమావేశం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల సరిహద్దులోని ఓ ఫంక్షన్ హాలులో బుధవారం రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడు బీరం శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన మండలస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి శంతన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో నిరుపేదలు కూడా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు రెడ్డి సామాజిక వర్గాలకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. న్యాయపరమైన హక్కుల కోసం పోరాటం చేయడానికి రెడ్డిలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ

శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లిలో సర్పంచ్ దిడ్డి రాజేశ్వరి ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ప్రభుత్వం గ్రామంలో రెండు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి సుమారు రూ. 29లక్షల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఐ మొగిలి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిడ్డి దేవేందర్, కొయ్యడ కుమార్‌యాదవ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

చిగురుమామిడి: మండలంలోని చిన్నములనూర్ ఆదర్శ పాఠశాలలో బుధవారం ఫుడ్‌ఫెస్టివల్‌ను జరుపుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను కలిసి భుజించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

మానకొండూర్: మండలంలోని దేవంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన లక్ష్మణ్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. రామడుగులో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి అండర్ 16 పోటీల్లో పాఠశాలకు చెందిన లక్ష్మణ్‌తో పాటు ధర్మేందర్, విఠల్, రాహుల్, సాయితేజ, శివసాయి, సిద్దార్థ అనే విద్యార్థులు పాల్గొన్నారు. సెప్టెంబర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో లక్ష్మణ్ పాల్గొంటాడని వారు తెలిపారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

- టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్

తిమ్మాపూర్: నీటి పారుదల శాఖలో సూపరిండెంట్ పోస్టులను నూతనంగా చేపట్టాలని, ఎన్‌టీపీఏ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ నాగేందర్‌రావుకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె సురేష్‌బాబు, ఎల్ఎండీ యూనిట్ అధ్యక్షుడు మామిడి రమేశ్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై సమీక్ష

తిమ్మాపూర్: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై ఏపీడీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. హరితహారంలో గుంతలు తీయడం, చెట్లు నాటి వాటి సంరక్షణ తదితర అంశాలపై ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలకేంద్రంలోని ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో టైలరింగ్, సాఫ్ట్‌స్కిల్స్‌పై నెల రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నేర్చుకున్న పనిని పది మందికి నేర్పించినపుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. స్వయం ఉపాధి ద్వారా స్వతంత్ర్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. నేర్చుకున్న పని ఏదో సమయంలో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక ప్రపంచంలో స్వయం ఉపాధి ద్వారా తయారు చేసిన వస్తువులను ఇంటర్‌నెట్ ద్వారా ఆన్‌లైన్‌లో అమ్ముకోవచ్చన్నారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీపీ బూడిద ప్రేమలత, వైస్ ఎంపీప పొన్నాల భూలక్ష్మి, సంపత్, బెజ్జంకి జడ్పీటీసీ శరత్‌రావు, మండల అధ్యక్షుడు జోగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాతంగి లక్ష్మన్, ఎస్‌బీఐ సంస్థ డైరెక్టర్ పి దత్తాది, సిబ్బంది స్వప్న, ఎంపీకె రెడ్డి, తిరుపతి, రమేశ్, కిశోర్, నాయకులు ప్రసాద్, అశోక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి

ఖాతాదారులకు సత్వర సేవలు

- ఇండియన్ బ్యాంకు మేనేజర్ వెంకటసాయి కిరణ్

గన్నేరువరం: ఖాతాదారులకు సత్వరమే పంట రుణాలు, ఎక్స్‌ప్రెస్ బంగారురుణాలు, వ్యాపార రుణాలు అందజేస్తున్నామని ఇండియన్ బ్యాంకు మేనేజర్ వెంకటసాయికిరణ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఇండియన్ బ్యాంకు బ్రాంచ్‌లో ఆయన ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం 2 కోట్లకుపైగా రుణాలు అందజేశామన్నారు. గన్నేరువరం బ్రాంచ్ ఏర్పడిన నాలుగు సంవత్సరాలలో 22 కోట్ల లావాదేవీలు నిర్వహించామన్నారు. బ్యాంకు పరిధిలోని గన్నేరువరం, చొక్కారావుపల్లి, పారువెల్ల, మాదాపూర్, ఖాసీంపేట, గ్రామాలకు సేవలు అందిస్తున్నామన్నారు. సమావేశంలో సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఏబీఎం మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'ఈ' ములాఖత్ ప్రారంభం

కరీంనగర్ క్రైం: జిల్లా జైలు సంస్కరణలకు కేంద్రంగా మారింది. క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జైలుకు వచ్చిన ఖైదీలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఇప్పటికే అనేక సంస్కరణలు తీసుకువచ్చిన జైలు అధికారులు మరో సంస్కరణ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ళశాఖ తీసుకున్న నిర్ణయం మేరకు ఇటీవల ఈ-ములాఖత్‌ను ప్రారంభించారు.వివిధ నేరాలపై జైలులో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను చూడడానికి వారి బంధువులు ప్రతిసారి జైలుకు వచ్చి ములాఖత్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ సమయంలో సదరు ఖైదీని కలిసేందుకు అప్పటికే ఎవరైనా బంధువులు, కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకుంటే కొత్తగా వచ్చిన వారికి అవకాశం లేకుండా పోతుంది. ఈ విషయం జైలుకు వచ్చిన తరువాతకాని వారికి తెలియడం లేదు. మరి కొన్ని సందర్భాలలో ఒక ఖైదీకి పరిమితికి మించి ఎక్కువగా ములాఖత్‌లు ఇస్తున్నారని, ఇందుకు డబ్బులు తీసుకుంటున్నారనే విమర్శలు తరచుగా వినపడుతున్నాయి. దీంతో ఇటువంటి విమర్శలకు తావులేకుండా ములాఖత్‌ను పారదర్శకంగా నిర్వహించాలని జైళ్లశాఖ నిర్ణయించడంపై హర్షం వ్యక్తమవుతున్నది. రిమాండ్ ముద్దాయికి వారంలో రెండుసార్లు మాత్రమే ములాఖత్‌కు అనుమతిస్తారు.

శిక్ష పడిన ముద్దాయికి 15 రోజులకు రెండుసార్లు ములాఖత్‌కు అవకాశం కల్పిస్తారు. జైలు సూపరింటెండెంట్‌కు ఉన్న విచక్షణ అధికారాలతో మరో రెండు మూడు ములాఖత్‌లు ఇవ్వడానికి అధికారం ఉన్నది. జైలు పనిదినాల్లో ఎప్పుడైనా ఈ ములాఖత్‌లు తీసుకోవచ్చు. ములాఖత్ సందర్భంలో ముగ్గురు సందర్శకులను మాత్రమే అనుమతిస్తారు. జైలులో ఉన్న ఖైదీలకు ములాఖత్ కోసం వెళ్లే వారు పండ్లు, బ్రెడ్, జామ్, టూత్‌పేస్ట్, బట్టలు వంటివి అందజేయవచ్చు. ఇతర ఆహారపదార్థాలు, వస్తువులను అనుమతించరు. ఖైదీలకు డబ్బులు ఇవ్వాలంటే ప్రిజనర్స్ క్యాష్ ప్రాపర్టీ అకౌంట్(పీపీసీ)లో జమ చేయాల్సి ఉంటుంది. జైలులో ఉన్న ఖైదీలను కలిసేందుకు ములాఖత్ ద్వారా ఉదయం 10 నుంచి మద్యాహ్నం 1 గంట వరకు, మద్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు. ములాఖత్‌కు ఎలాంటి రుసుము ఉండదు. ములాఖత్ సమయంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, ఇబ్బందులకు గురి చేసినా వెంటనే జైలు సూపరింటెండెంట్ ఫోన్ నెంబర్ : 9494632431కు సమాచారం అందించవచ్చు.

● ఈ-ములాఖత్ ఇలా బుక్ చేసుకోవాలి...

ములాఖత్ కోసం http//:prisons.nic.in వెబ్‌సైట్ ద్వారా నేషనల్ ప్రిజనర్స్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ (ఎన్‌పీఐపీ)ను ఓపెన్ చేయాలి. ఇందులో విజిట్ బుకింగ్ మేడ్ ఈజీని క్లిక్ చేయాలి. వెంటనే ఎన్‌పీఐపీ సైట్ తెరుచుకుంటుంది. ఈసైట్‌లో మొదట రాష్ట్రం, జిల్లా జైలు వివరాలు పూర్తిగా నమోదు చేయాలి. ఈ సైట్‌లోనే పై భాగంలో న్యూ రిజిస్ట్రేషన్, విజిట్ స్టేటస్ కనబడుతుంది. ఇదివరకే ములాఖత్‌కు వెళ్లి వచ్చినవారు అయితే విజిట్ స్టేటస్‌లోకి వెళ్లి మనకు ఇదివరకే కేటాయించిన సంఖ్యను నమోదు చేయాలి. కొత్తగా ఈ-ములాఖత్‌కు వెళ్లేవారు న్యూ రిజిస్ట్రేషన్ వద్ద క్లిక్ చేయగానే ఎన్‌పీఐపీ సైట్ ఓపెన్ అవుతుంది.ఈసైట్‌లో ములాఖత్‌కు వెళ్లేవారి ఆధార్ కార్డు నంబర్‌తో సహా పూర్తి వివరాలు నమోదు చేయాలి. దీని కిందనే సెక్యూరిటీ నంబర్ ఉంటుంది. అనంతరం సబ్‌మిట్‌ను క్లిక్ చేయగానే సెక్యూరిటీ నంబర్‌తో కూడిన ఒక స్లిప్ కనిపిస్తుంది. ఈ స్లిప్‌ను ప్రింట్ అవుట్ తీసుకొని జైలుకు ములాఖత్ కోసం వెళ్లే సమయంలో వెంట తీసుకువెళ్లాలి. పూర్తి వివరాలతో ఆన్‌లైన్‌లో నమోదైన తర్వాత ఈ ఫైల్ జిల్లా జైలు సూపరింటెండెంట్ వద్దకు వెళ్తుంది. ఈ సైట్‌ను జైలు సూపరింటెండెంట్ పరిశీలించి ములాఖత్ కోసం అడిగిన ఖైదీకి అవకాశం ఉన్నదా లేదా అని పరిశీలించిన అనంతరం ఆన్‌లైన్‌లోనే సమాచారాన్ని సదరు వ్యక్తికి అందజేస్తారు.

● జైలులో త్వరలో నర్సరీ, నోట్‌బుక్ తయారీ పరిశ్రమలు...

జిల్లా జైలులో 10 వేల మొక్కలు పెంచేందుకు ఒక నర్సరీ, నోట్‌బుక్‌ల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన అనుమతులు జైళ్ళశాఖ నుంచి తీసుకున్నట్లు జైలు సూపరిటెండెంట్ నవాబ్ శివకుమార్‌గౌడ్ తెలిపారు. జైలు ఆవరణలో 10 వేల మొక్కలు పెంచేందుకు నర్సరీని 30 వేల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. ఈ నర్సరీని జైలులోని ఖైదీలతోనే నిర్వహిస్తారు. జైలులో నోట్‌బుక్‌ల తయారీ పరిశ్రమను ఐదు లక్షల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు.


● మేస్త్రీ, ఎలక్ట్రికల్, ప్లంబర్ విభాగాల్లో 'న్యాక్' శిక్షణ...

కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న వారికి భవన నిర్మాణం, ఎలక్ట్రికల్, ప్లంబర్ విభాగాల్లో శిక్షణ ఇప్పించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. న్యాక్ సంస్థ ఈ శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. ఒకటి రెండు నెలలపాటు జైలు ఆవరణలోనే ఆసక్తి కలిగిన ఖైదీలకు ఈ శిక్షణ ఇవ్వనున్నారు.

● ఖైదీల్లో పరివర్తనే లక్ష్యం....

- ఎన్ శివకుమార్ గౌడ్,

కరీంనగర్ జిల్లా జైలు సూపరిటెండెంట్



క్షణికావేశంలో నేరాలకు పాల్పడి జైలుకు వచ్చిన ఖైదీల్లో పరివర్తన తీసుకు రావాలనే లక్ష్యంతో జైళ్ళశాఖ పని చేస్తున్నది. నేరానికి పాల్పడి జైలుకు వచ్చిన ఖైదీ విడుదల అయిన తరువాత మళ్ళీ నేరానికి పాల్పడకుండా తన కాళ్ళపై తను జీవించే విధంగా ఉపాధిని కల్పించే విధంగా ప్రయత్నిస్తున్నాం. ములాఖత్‌లో పారదర్శకత తీసుకురావటానికే ఈ ములాఖత్‌ను ప్రారంభించాం. ఈ అవకాశాన్ని ఖైదీల కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. నర్సరీ, నోట్‌బుక్‌ల తయారీతో మరికొంద మంది ఖైదీలకు ఉపాధి కల్పిస్తాం.

● బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో మరో పెట్రోల్ బంక్...

కరీంనగర్ శివారులోని బొమ్మకల్ బైపాస్ రోడ్‌లో జైళశాఖ ఆధ్వర్యంలో మరో పెట్రోల్ బంకును ప్రారంభించేందుకు జైలు అధికారులు చర్యలు తీసు కున్నారు. పెద్దపల్లి రోడ్డులో ఫ్లై ఓవర్ వద్ద రెండు సంవత్సరాలుగా మూసివేసి ఉన్న ఐవోసీఎల్ పెట్రోల్ బంకును జైళ్లశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నా రు. ఈ పెట్రోల బంకు ద్వారా మరో 15 మంది ఖైదీలకు ఉపాధి కల్పించనున్నారు. ఇప్పటికే జైలు ఆవరణలో నిర్వహిస్తున్న ఐవోసీఎల్ పెట్రోల్ బంకులో 20 మంది ఖైదీలు ఉపాధి పొందుతున్నారు.



ఆర్అండ్‌బి అతిథి గృహంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్ గంట చక్రపాణిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఇద్దరు కరెంటు మోటార్ల
దొంగలపై పీడీయాక్టు

కరీంనగర్ క్రైం: సులభంగా డబ్బులు సంపాదించడం కోసం వ్యవసాయ బావులు, కాలువ వద్ద ఏర్పాటు చేసే కరెంట్ మోటార్లను దొంగిలించడమే వృత్తిగా ఎంచుకుని పంటలకు రైతులను నష్టపరుస్తూ, అసాంఘిక కార్యకలాపాలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఇద్దరు కరెంట్ మోటార్ల దొంగలు తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన సూరం తిరుపతిరెడ్డి (50), దయ్యాల సంపత్ (45)లపై బుధవారం పీడీ యాక్టును అమలు చేశామని సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు కరీంనగర్ జిల్లా జైలులో ఉన్న సూరం తిరుపతిరెడ్డి, దయ్యాల సంపత్‌లకు జిల్లా జైలు సూపరిండెంట్ సమక్షంలో నిర్భంద ఉత్తర్వులు అందజేసి వారిని వరంగల్ సెంట్రల్ జైలుకు తరలించామని పేర్కొన్నారు. సూరం తిరుపతిరెడ్డి, అతని సహచరుడు దయ్యాల సంపత్‌లు జల్సాలకు అలవాటు పడి కరెంట్ మోటార్లు దొంగిలించాలని నిర్ణయించుకుని గత ఏప్రిల్ నెలలో తిమ్మాపూర్ గ్రామంలో తక్కెట లింగారెడ్డి అనే రైతుకు చెందిన వ్యవసాయ బావిలో బిగించి ఉన్న కరెంట్ మో టార్‌ను దొంగిలించారు. ఇప్పటి వరకు తిమ్మాపూర్, మానకొండూర్, కేశవపట్నం మండలాల్లో సంచరిస్తూ వ్యవసాయ బావులు పంట కాలువలకు బిగించి ఉన్న 20 కరెంట్ మోటార్లను దొంగిలించి కొన్ని మోటార్లను ఇతర ప్రాంతాల్లోని రైతులకు తక్కువ ధరకు విక్రయించారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 16 దొంగతనాలకు పాల్పడి 20కి పైగా కరెంట్ మోటార్లను దొంగిలించారు. పైన పేర్కొన్న ఇద్దరు నిందితులను ఎల్ ఎండీ పోలీసులు అరెస్టు చేసి దొంగిలించబడిన మోటార్లను స్వాధీనంచేసుకొని కోర్టులో హాజరు పరిచారు. పీడీ యాక్టు అమలు చేయడంలో కీలకపాత్ర పోషించిన లీగల్ సెల్ ఇన్స్‌పెక్టర్ బి రవి, తిమ్మాపూర్ సీఐ టి కరుణాకర్‌రావు, పీడీ సెల్ ఇన్‌చార్జి టి పండరిలను సీపీ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

పంట కోత ప్రయోగాలను పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద పంట కోత ప్రయోగాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ వ్యవసాయాధి కారులను, తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముఖ్యప్రణాళిక అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాన మంత్రి పంటల బీమా పథకం జిల్లాస్థాయి శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, చీడ తెగుళ్ల సోకడం వల్ల పంట నష్టపోయి రైతులు అప్పులపాలు కాకుండా ఆదుకొనుటకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం ద్వారా రైతుకు భరోసా నినా దంతో అమలు చేస్తుందని తెలిపారు. ఈపంట బీమా పథకాన్ని రైతులు సరిగా సద్విని యోగం చేసుకొనుటకు అవగాహన కల్పించాలని సూచిం చారు. కరీంనగర్ జిల్లాలో వరి ఈ పథకం కింద ఎంపికైందని తెలిపారు. బీమా యూనిట్‌గా ఒక గ్రామమైతే పంట కోట ప్ర యోగాలు నాలుగుసార్లు నిర్వహించాలని, 5 గ్రామాలకంటే ఎక్కువైతే 10 పంటకోత ప్రయోగాలు నిర్వహించాలని తెలిపారు. పంటకోత ప్రయోగం చేసిన వెంటనే 24 గంటల్లోపు వివరాలు ఆన్‌లైన్‌లో పంపించాలని తెలిపారు. తహసీల్దార్లు గ్రామాల్లో రైతుల వారిగా పంటసాగు వివరాలను పహాణీలలో నమోదు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు గ్రామాల వారిగా, మండలాల వారిగా, రైతు వారిగా పంటల వివరాలు, సాగు విస్తీర్ణం, పంటల విస్తీర్ణం, పూర్తి వివరాలు ఎల్లప్పుడు తమ వద్ద అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి సుబ్బారావు, నాబార్డు ఏజీఎం రవిబాబు, ఎల్‌డీఎం రాజయ్య, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, తహసీల్దార్లు, మండల వ్యవసాయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

జిల్లాలోని అన్ని పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా మార్చాలి.. కలెక్టర్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలలను స్వచ్ఛ విద్యాలయాలుగా మార్చాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మండల విద్యాధికారులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో స్వచ్ఛ భారత్-స్వచ్ఛ విద్యాలయం కార్యక్రమంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల పిల్లలందరూ వ్యక్తిగా పరిశుభ్రత అలవాటు చేసుకునేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ప్రపంచంలో నీటి ద్వారానే చిన్నపిల్లలు ఎక్కువ మంది చనిపోతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో అంటువ్యాధులతో చనిపోయే చిన్నపిల్లల్లో సగం మందికన్నా ఎక్కువ మంది చిన్నపిల్లలు ఒక మనదేశంలోనే చనిపోతున్నారని, ఇది కేవలం వ్యక్తిగత అపరిశుభ్రత వలననే అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం కల్పించుటకు అన్ని పాఠశాలల గోడల మీద బొమ్మల రూపంలో చేతులు కడుక్కునే విధానం గీయి స్తున్నామని తెలిపారు. జిల్లాలోని 62 పాఠశాలలకు హ్యాండ్‌వాష్ కార్యక్రమం గురించి లఘుచిత్రాలు ప్రదర్శించుటకు వీలుగా ప్రొజెక్టర్లు సరఫరా చేస్తున్నామని తెలిపారు. బాలికలకు సంవత్సరానికి 1500, బాలురకు 1200 ఉపకార వేతనాలు మంజూరు చేస్తారని, గిరిజన పాఠశాలల్లో 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు, బీసీ పాఠశాలల్లో 9-10 తరగతి విద్యార్థులకు, షెడ్యూల్డ్ కులాల 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు, మైనార్టీ 1నుండి 10వ తరగతి విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యక్ర మంలో జిల్లా విద్యాధికారి రాజీవ్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి పెరిక యాదయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అంబాజి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకటేశ్వర్‌రావు, మైనార్టీ సంక్షేమ అధికారి అహ్మద్ అలీ, యూనిసెఫ్ కో-ఆర్డినేటర్ మణికంఠ, స్వచ్ఛ భారత్ కో-ఆర్డినేటర్ కిషన్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో వేగాన్ని పెంచాలి..

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశెట్టి అమలు చేస్తున్న హరితహారం కార్యక్రమంలో వేగాన్ని పెంచి జిల్లా లక్ష్యాన్ని అధిగమించాలని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో హరితహారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్ర స్తుతం వర్షాలు కురుస్తున్నందున ఈనెల చివరి వరకు లక్ష్యంసాధించాలని అన్నారు.నాటిన మొక్కలకు వెంటనే జియోట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇంతవరకు నాటిన మొక్కలన్నింటికి వారం రోజుల్లో జియోట్యాగింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలను ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, డీఆర్‌డీవో వెంకటేశ్వర్‌రావు, ఆర్డీవోలు రాజాగౌడ్, చెన్నయ్య, హార్టికల్చర్ ఏడీ శ్రీనివాస్, జిల్ల వైద్య, ఆరోగ్యశాఖాధికారి రాజేశం, ముఖ్య ప్రణా ళికాధికారి సుబ్బారావు, మెప్మా పీడీ పాల్గొన్నారు.

వేడెక్కుతున్న రాజకీయం

- అధికార పార్టీని ఇరుకున పెడుతున్న విపక్షాలు
- రాష్ట్రపతి చెంతకు చేరిన నేరెళ్ల ఘటన
- ఉద్రిక్తమవుతున్న కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.అధికార టీఆర్ఎస్ పార్టీపై విపక్షాలన్నీ ముప్పేట దాడులు ప్రారంభించాయి. ఒకవైపు నేరెళ్ల ఘటనను జాతీయ స్థాయికి తీసుకవెళ్తూ మానవ హక్కుల ఉల్లంఘన ఉచ్చులో బిగించడానికి ప్రయత్నిస్తూ మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ నేపథ్యంలో భూనిర్వాసితుల సమస్యలను లేవనెత్తుతూ కోర్టుల్లో కేసులు వేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

● రాష్ట్రపతి దృష్టికి నేరెళ్ల ఘటన

నేరెళ్ల ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేసి సమస్యను సద్దుమణిగేలా చూద్దామని ప్రభుత్వం అనుకున్నా విపక్షాలు మాత్రం దానిని ఇప్పుడప్పుడే వదిలిపెట్టే సూచనలు కనిపించడం లేదు. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిని లారీల దహనం కేసులో ఇరికించి పోలీసులచే థర్డ్ డిగ్రీ ప్రయోగం చేయించారని దీని వెనకాల టీఆర్ఎస్ నాయకులు, సీఎంవోలో ఉన్న వారు ఉన్నారని విపక్షాలు ఆరోపించాయి. ఇదే ఆరోపణలను గవర్నర్ దృష్టికి కూడా తీసుకవెళ్లాయి. అక్కడితో ఆగకుండా బుధవారం ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. సీపీఐ నేతలు డిరాజా, చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాషా, జేఏసీ నేతలు కోదండరాం, గోపాల్‌శర్మ, అంబటి శ్రీను,తెలంగాణ విద్యావంతుల వేదిక నేతలు గురిజాల రవీందర్, టీడీపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎల్‌రమణ, పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సంపత్, గూడూరు నారాయణరెడ్డి రాష్ట్రపతిని కలిసి నేరెళ్ల ఘటనను ఆయన దృష్టికి తీసుకపోవడంతోపాటు తెలంగాణలో ప్రజల హక్కులకు భంగం కలుగుతున్నాయని ఫిర్యాదు చేశారు.

● కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేక'రణం'

మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, వారికి పరిహారం చెల్లించకుండానే నిర్మాణ పనులు చేపట్టారని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, ప్రభావిత ప్రాంతంలో కాకుండా ప్రజలకు దూరంగా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ వాటిని అడ్డుకుంటున్నాయి. కరీంనగర్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేయడంతోపాటు భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఇవే అంశాలపై కాంగ్రెస్ నేతలు ప్రజాభిప్రాయ సేకరణ సభకు వెళ్లిన సమయంలోకాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకొనిలాఠీచార్జికి దారితీసింది. దీంతో కాంగ్రెస్ జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలకు పిలుపునిచ్చింది. బీజేపీ కూడా వివిధ అంశాలపై జిల్లాలో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటున్నది.సీపీఐ, సీపీఎం పార్టీలు ఇప్పటికే పలు ఆందోళనలు నిర్వహించాయి.

● పొన్నం దీక్షతో కాంగ్రెస్‌లో హుషారు

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆ పార్టీకి మంచి మైలేజి ఇవ్వడంతోపాటు ఆ సమస్యను సజీవంగా ఉంచి పోరాట అంశంగా మలుచుకోవడానికి మార్గం వేసింది. విపక్షాలన్నింటి ఆందోళనలతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో అధికార టీఆర్ఎస్ పార్టీ విపక్షాల ఆరోపణలను, ఆందోళనలను తిప్పికొట్టడానికి ఏం కార్యక్రమం చేపట్టనున్నదోనని చర్చ జరుగుతున్నది.

విద్యుత్ స్థంభానికి బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

ఓదెల: మండలంలోని గూడెం, గుంపుల శివారులోని డీ-86కెనాల్‌పై ఉన్న విద్యుత్ స్థంభాన్ని ద్విచక్ర వాహనం ఢీకొని బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన సుంచు సంపత్, మోత్కూరి రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాలయ్యాయి.గుంపుల వైపునుంచి కాల్వశ్రీరాంపూర్ వైపు వెలుతుండగా ఈప్రమాదం జరిగింది. ఇందులో సంపత్ తలకు తీవ్రగాయాలు, రమేష్‌కు పాక్షికగాయాలు కాగా పెద్దపల్లి ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని కళ్యాణ్‌నగర్ ఊర్వశి థియేటర్ సమీపంలో బుధవారం రాత్రి మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎల్కలపల్లికి చెందిన మూర్తి అనే యువకునికి తలకు, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అడ్డగుంటపల్లి నుంచి ఊర్వశిథియేటర్ వైపు కట్టెల లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్(ఏపీ 01 ఎల్ 1405) ఎల్కలపల్లి వైపు వెళుతున్న బైక్(టీఎస్ 01 ఈఎఫ్ 6878)ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న మూర్తికి గాయాలు కాగా స్థానికులు 108ద్వారా ఆసుపత్రికి తరలించారు.

జగిత్యాలలో చీటీల వ్యాపారి మోసం

- రూ.కోటితో ఉడాయింపు
- లబోదిబోమంటున్న బాధితులు



చెక్కులు, ప్రామిసరీ నోట్లు చూపిస్తున్న బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల పట్టణానికి వ్యాపారి రూ.కోటికి టోకరా వేశాడు. వస్త్ర వ్యాపారం చేసే అతను పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం చేస్తూ పలువురి నుంచి డబ్బులు తీసుకుని రాత్రికి రాత్రే ఉడాయించాడు. బాధితులు బుధవారం పోలీసులను ఆశ్రయించారు. జగిత్యాల పట్టణానికి చెందిన జిల్లా రాకేష్ ఎల్‌జీ రాంలాడ్జి సమీపంలో భవాని సెల క్షన్స్ నిర్వహిస్తూ ఉంటాడు. దీనికి తోడు పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం నిర్వహిస్తాడు. రూ.50 వేల నుంచి రూ.5 లక్షల మేరకు ప్రైవేట్ చీటీలు నడుపుతుంటాడు. పట్టణంలోని చాలామంది ఆయనకు ఖాతా దారులుగా చేరారు.రెండు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున చీటీల పేరిట డబ్బులు తీసుకోగా, చీటీల కాలం పూర్తయినా రేపు, మాపు అంటూ దాటవేశాడు. దాదాపు రూ.60 లక్షలు చీటీల రూపంలోనే తీసుకోగా, మరో రూ.40 లక్షలు వివిధ వ్యక్తుల వద్ద అప్పుగా తీసుకున్నట్లు తేలింది.దాదాపు రూ.కోటితో రాకేష్ రెండు, మూడు రోజుల క్రితమే పారిపోయాడు. బట్టల షాపు తీయక పోవడంతో అనుమానంతో ఇంటికి వెళ్లగా, ఇల్లు ఖాళీ చేసినట్లు తెలియడంతో బాధితులు లబోదిబోమంటున్నాడు. ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చిన రాకేష్ పారిపోతాడనుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గత్యంతరం లేక బాధితులు జగిత్యాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేపట్టారు.

హైదరాబాద్ పోలీసుల అదుపులో 'ఖని' యువకుడు

కోల్‌సిటీ: గోదావరిఖని అశోక్‌నగర్‌కు చెందిన అబ్దుల్ పాషా అలియాస్ సోనును రెండు రోజుల క్రితం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్టు సమాచారం. కొంతకాలంగా ఒక మహిళను వేధించిన కేసులో నిందితునిగా ఉన్న సోనును పోలీసులు తీసుకెళ్లారు. సోనును అదుపులోకి తీసుకున్న విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

'ఖని'లో గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గంజాయి అమ్ముతున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బందం శివను బుధవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.30వేల విలువచేసే మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ చెప్పారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన శివ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక పోవడం, డబ్బుల సంపాదించడం కోసం గంజాయి అమ్మడానికి అలవాటు పడ్డాడన్నారు. వ రంగల్‌కు వెళ్లి అక్కడ ఒకవ్యక్తి వద్ద రూ.4వేలకు కిలో గంజాయి తీసుకువచ్చి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లను వంద రూపాయల చొప్పున విక్రయించే వాడు. వాటిని మంచిర్యాల, గోదావరిఖనిలో యువకులకు అమ్ముతూ గంగానగర్ వద్ద శివ అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు రమేష్‌బాబు పట్టుకుని బ్యాగ్‌ను తనిఖీ చేశారు. బ్యాగ్‌లో మూ డు కిలోల గంజాయి ఉందని, శివను విచారించగా వరంగల్ నుంచి గంజాయి ఇక్కడ విక్రయిస్తున్నట్టు చెప్పాడని సీఐ తెలిపారు.నిందితుడు శివను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ రా ములు గౌడ్, సదానందం, ఏలియా పాల్గొన్నారు.



శివ అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీఐ గజ్జి కృష్ణ

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య

సారంగాపూర్ : క్రిమిసంహారక సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గణేష్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతారం గ్రామంలో గల గణేష్‌పల్లిలో గోగుల పెద్దలస్మయ్య(70) అనే వృద్ధునికి కొన్ని సంవత్స రాలుగా కడుపునొప్పి, మోకాళ్ల నొప్పులతో బాధపడుతుండేవాడు. దీంతో మనస్థాపం చెంది లస్మయ్య మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద పంటలకు ఉపయోగించే క్రిమిసంహారక మందు సేవించగా ఇంట్లో వారు గమనించి వెంటనే వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతనికి భార్య ఎంకవ్వ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కొడిమ్యాలలో ఒకరు...



మృతి చెందిన అంజిరెడ్డి

కొడిమ్యాల : మండలంలోని తిప్పయ్యపల్లి గుర్రాల గుట్టల్లో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపెల్లికి చెందిన కదిరె అంజిరెడ్డి(64) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు... అంజిరెడ్డి కొన్నేళ్ళుగా అనారోగ్యం గురై వ్యాధి నయం కాకపోవటంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని స్నేహితునికి చెప్పడంతో కుటుంబ సభ్యులు అంజిరెడ్డి కోసం వెతకటం ప్రారంభించారు. వారంతా వెదుకుతుండగా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గుర్రాల గుట్ట వద్ద శవమై కనిపించాడు. సమాచార మందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని భార్య వినోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఒంటరితనం భరించలేక ఒకరు...

రాయికల్: ఒంటరితనం భరించలేక మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన అమరగొండ గంగరాజం(48)ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివకృష్ణ బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గంగరాజం భార్య సంవత్స రం క్రితం చనిపోగా ఉన్న ఒక్కగానొక్క కొడుకు బాసర త్రిపుల్‌ఐటీలో చదువుతున్నాడు. గంగరాజంకు రెండు సంవత్సరాల క్రితం విద్యుత్‌షాక్‌తో కుడిచేయి పూర్తిగా తొలగించారు. అవిటిగా మారిన తనకు బాగోగులు చూసేవారు ఎవరూ లేక ఒంటరితనం భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుని తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

మానకొండూర్‌లో చోరీ

మానకొండూర్ : మానకొండూర్‌లోని ఓఇంట్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మానకొండూర్‌కు చెందిన చాంద్‌పాషా అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో వేరే గ్రామానికి వెళ్లారు. బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపు పగులకొట్టి ఉండడంతో ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడమే కాకుండా వెండి పట్టీలు, నగదు అపహరించుకుపోయారని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో ఒకరికి జైలుశిక్ష

సిరిసిల్ల రూరల్ : యువతిని అత్యాచారం చేసిన కేసులో అల్లెపు రాజు అనే వ్యక్తికి కరీంనగర్ ప్యామిలీ కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జడ్జి బుధవారం తీర్పునిచ్చారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపురాజు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన యువతిపై 2009లో అత్యాచారం చేశాడు. ఈ కేసుపై 2012లో సిరిసిల్ల సబ్‌కోర్టు జడ్జి విచారించి ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించారు. రాజు ఈ కేసులో జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ప్యామిలీకోర్టులో బుధవారం జడ్జి విచారించి 2012లో విధించిన శిక్షనే తిరిగి ఖారారు చేస్తూ తీర్పునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన నాగరాజు

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి నాగరాజు (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం నాగరాజు వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. డ్యూటీలో భాగంగా తన బైక్‌పై వెళ్తుండగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ వద్ద ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతి వార్త తెలియడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ రసాభాస

● టీఆర్‌ఎస్, కాంగ్రెస్ బాహాబాహి ● పోలీసుల లాఠీచార్జ్, పలువురికి గాయాలు ● బైఠాయించిన శ్రీధర్‌బాబు, అరెస్టు చేసిన పోలీసులు
● సభా ప్రాంగణం నుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు, పలువురు నిర్వాసితులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రాష్ట్రంలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పర్యావరణ ప్రభావంపై పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది.

● వేదికపై బైఠాయించిన భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు..

పెద్దపల్లి శివారులోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పర్యావరణ ప్రభావం గురించి జిల్లా కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి కేంద్ర పర్యావరణ మండలి అధికారుల బృందం బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మొదట పలువురు అధికార పార్టీకి చెందిన వారు మాట్లాడగా, ఆ తర్వాత ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం తరపున ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో ప్రాజెక్టులు జరుగుతున్నాయని, నిర్వాసితులంతా అక్కడే ఉంటే ఇక్కడ ఎందుకు అభిప్రాయ సేకరణ చేపట్టారని ప్రశ్నించారు. మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటూ వేదికపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇందులో రైతులు ఎంత మంది ఉన్నారో చేతులెత్తాలని కోరగా కొంత మంది మాత్రమే చేతులెత్తారు.

● పరస్పర నినాదాలు..

అదే సమయంలో మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు సభా ప్రాంగణంలోకి అడుగు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆ వెంటనే టీఆర్‌ఎస్ కార్యకర్తలు శ్రీధర్‌బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో వివాదం ముదిరింది. హాల్లో ఉన్న కుర్చీలు తీసి ఒకరిపైనొకరు విసురుకున్నారు. పరిస్థితి అదుపు తప్పి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు లాఠీ చార్జికి దిగి, ఇరువర్గాలను చెదరగొట్టారు. అలాగే భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్‌ను చితక బాదారు. ఈ క్రమంలో పలువురి గాయాలయ్యాయి. ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి డి శ్రీధర్‌బాబు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. లాఠీ చార్జికి నిరసనగా సభా ప్రాంగణం ఎదుట శ్రీధర్‌బాబు బైఠాయించి ఆందోళనకు దిగడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పలువురు భూ నిర్వాసితులు సభ నుంచి వాకౌట్ చేసి పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతులను ఎంపీ, ఎమ్మెల్యేలు వారి అనుచరులను ఉసిగొల్పి కొట్టించారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు వస్తే ప్రభుత్వం ప్రజల గొంతు నొక్కుతున్నదని, రైతులు తమ గోడును వినిపించేందుకు వస్తే అరెస్టు చేశారన్నారు.



కాంగ్రెస్ నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

● కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందే..

- ప్రజాప్రతినిధులు, ప్రజలు

తెలంగాణ ప్రాంతానికి జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని ప్రజాప్రతినిధులు, పలువురు ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. బుధవారం పెద్దపల్లిలో ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఎంపీ బాల్క సుమన్, పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మదూకర్, ఎమ్మెల్సీ టి భానుప్రసాద రావు, ఐడీసీచైర్మన్ ఈద శంకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ సందవేన సునీతతో పాటు అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు మాట్లాడారు. ఇందులో ఇద్దరు మినహా 23 మంది కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాల్సిందేనన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని కోటి ఎకరాల మాగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులకు రీ డిజైన్ చేశారన్నారు. కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మాణానికి 95 శాతం మంది ప్రజల మద్దతు ఉంటుందని, ఆ ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని అన్నారు. సీపీఐ నేత గుండా మల్లేష్ మాట్లాడుతూ తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, అభివృద్ధి కాముకులమే తప్ప నిరోధకులం కామని అన్నారు. ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అన్ని రకాల ప్యాకేజీలు అందజేయాలని, చేతి వృత్తుల వారికి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టుల గురించి చర్చించాలని సూచించారు. భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భూ నిర్వాసితులు ఎక్కువగా ఉన్న మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని, ఇక్కడ చేస్తే ఎవరు వస్తారని ప్రశ్నించారు. తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు 82 మంది పేర్లు నమోదు చేసుకోగా, 25 మంది మా త్రమే మాట్లాడారు. సభా ప్రాంగణంలో ఎవరూ లేక పోవడంతో అభిప్రాయ సేకరణను ముగిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రకటించారు.

● ప్రాజెక్టుకు అనుకూలంగా మెజార్టీ ప్రజల అభిప్రాయాలు..

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణంపై తమ అభిప్రాయాలను వెల్లడించిన 25 మందిలో 23 మంది ప్రాజెక్టు నిర్మించాల్సిందేనని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్కరు మాత్రం ప్రాజెక్టు నిర్మాణం మంథనిలో జరిగితే ఇక్కడ ఎందుకు సభ నిర్వహించారని ప్రశ్నించారని, ఈ ప్రాజెక్టులో జిల్లాలో 5 మండలాల్లోని 9 ప్రాంతాలకు చెందిన వారి భూములు పోతున్నాయని, ఇక్కడైతే అందరికి అనువుగా ఉంటుందని కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మరొకరు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనగా, అది పర్యావరణానికి సంబంధం లేనిదిగా పరిగణిస్తున్నామని తెలిపారు. నివేదిక తయారు చేసి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పర్యా వరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధక సంస్థ కో ఆర్డినేటర్ రామకృష్ణ, కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ నల్లా వెంకటేశ్వ ర్లు, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు పడాల అశోక్ కుమా ర్, బైరం పద్మయ్య, నీటి పారుదల శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్

ప్రాజెక్ట్‌లపై కాంగ్రెస్ అభాండాలు

● కేసులు వేసిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దే ● పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తయితే తెలంగాణలో పుట్టగతులు ఉండవనే భయంతోనే కాంగ్రెస్, టీఆర్‌ఎస్‌పై లేనిపోని అభాండాలు మోపుతోందని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విమర్శించారు. జగిత్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని ప్రాజెక్ట్‌లు నిర్మించి రైతులకు సాగునీరు అందించడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, గుండ పోచమ్మ, మల్లన్నసాగర్, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్ట్‌లతో 18.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు, నిజాంసాగర్, సిం గూరు, కృష్ణా, జూరాల, శ్రీశైలం, నాగార్జు నసాగర్ ప్రాజెక్ట్‌లతో 36 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందే అవకాశముందని తెలిపారు. అలాంటి ప్రాజెక్ట్‌లను అడ్డుకునేందుకు కాంగ్రెస్ ఇప్పటివరకు 196 కేసులు వేసిందని ఆరోపించారు. పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుంటే కాంగ్రెస్ వ్యవహరించిన తీరు చూస్తుంటే ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకమని అర్థమవుతోందన్నారు.

యాదాద్రి, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి టీఆర్‌ఎస్ బల ప్రదర్శన వేదికగా మారిందనడం దారుణమన్నారు. ప్రజాభిప్రాయాలు తీసుకొని పక్కా ప్రణాళికతో జిల్లా కలెక్టర్లు వ్యవహరిస్తున్నారని వివరించారు. బలవంతంగా ఒప్పంద పత్రాలు తీసుకుంటున్నారని, నష్ట పరిహారం తగ్గించాలని, భూసేకరణ బలవంతంగా చేస్తున్నారంటూ జీవన్‌రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు అంచనాలు పెంచడం తమ సంస్కృతి కాదని, వైఎస్ హయాంలో జల యజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చితే కాగ్ అక్షింతలు వేసిందని ఎద్దేవా చేశారు.

ఇలాగే ప్రవర్తిస్తే కాంగ్రెస్‌కు భవిష్యత్తులో పుట్టగతులుండవ న్నారు. ప్రాజెక్ట్‌లకు అడ్డుపడితే రైతులే కర్రు కాల్చి వాత పెడుతారని హెచ్చరించారు. సీఎం ముందు చూపుతో ప్రాజెక్ట్‌లు, రిజర్వాయర్‌లు, పంపుహౌజ్‌ల నిర్మాణాలు చేపడుతూ చివరి ఆయకట్టుకు నీరందించడానికి కృషి చేస్తున్నార ని తెలిపారు. సమావేశంలో టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సంజయ్ కుమార్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, విండో చైర్మన్ బాదినేని రాజేందర్, పట్టణ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్, గోస్కుల జలంధర్, దావ సురేష్, గంగారెడ్డి, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

● విద్యుత్‌శాఖ అధికారులను హెచ్చరించిన సర్పంచ్‌ల ఫోరం

గంగాధర : గ్రామ పంచాయతీల్లోని విద్యుత్ బకాయిల కోసం విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది బెదిరింపులు, వేధింపులకు పాల్పడితే ఉపేక్షించకుండా కేసులు పెడతామని గంగాధర మండల సర్పంచ్‌ల ఫోరం హెచ్చరించింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సర్పంచ్‌లు మాట్లాడుతూ కేంద్రం నుంచి 14 వ ఆర్థిక సంఘం నిధులు జీపీల్లో జమ కాగానే విద్యుత్‌శాఖ అధికారులు పంచాయతీల్లోని విద్యుత్ బకాయిలు చెల్లించమని సిబ్బంది ఫోన్లు చేస్తూ, వెంట పడుతూ బెదిరింపులకు, వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

జీపీలకు రావల్సిన స్టాంప్ డ్యూటీ, ఎస్‌ఎఫ్‌సీ, సీనరేజ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం జీపీలు బకాయి పడిన విద్యుత్ బకాయిలు మినహాయించుకుని మిగతా డబ్బును విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం జీపీలకు పైసా ఇవ్వకుండా కేంద్రం ఇచ్చే నిధుల నుంచి విద్యుత్ బకాయిల వసూళ్లను నిర్బంధంగా ఆ శాఖ అధికారులతో చేయించడం వల్ల జీపీలు నిధులు లేక నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీపీల్లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న బకాయిలను ఇప్పటికిప్పుడు తీర్చలేమని, జీపీల్లో జమ చేసిన 14 వ ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైతే 10 శాతం మేరకు చెల్లింపు చేస్తామని సర్పంచ్‌లు తేల్చి చెప్పారు.


మాట్లాడుతున్న గంగాధర శంకర్


సర్పంచ్‌లను నిలబెట్టి మాట్లాడుతున్న ఏడీఈ

సర్పంచ్‌లతో ఏడీఈ వాగ్వివాదం

జీపీల్లో జమ చేయబడిన 14 వ ఆర్థిక సంఘం నిధుల కోసం విద్యుత్ సిబ్బంది, అధికారులు బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్న విషయాన్ని వివరించడానికి వెళ్లిన సర్పంచ్‌లకు, ట్రాన్స్‌కో ఏడీఈ సాగర్‌కు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. 23 గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఏకమై జీపీల్లోని విద్యుత్ బకాయిల చెల్లింపు వ్యవహారాన్ని తేల్చుకోవడానికి ఏడీఈ వద్దకు వెళ్లగా కనీస మర్యాద ఇవ్వకుండా తమను నిలబెట్టి తన సీట్లోనే కూర్చుని అమర్యాదగా మాట్లాడారని సర్పంచ్‌లు ఆరోపించారు. దీంతో నా కార్యాలయానికి వచ్చి నన్నే ప్రశ్నిస్తారా అని ఏడీఈ సర్పంచ్‌లను అనడంతో ఇది ప్రజల అవసరాలు తీర్చే ప్రభుత్వ కార్యాలయమని, నీ సొంతం కాదని సర్పంచ్‌లు మండిపడ్డారు. ఏడీఈని కలిసి మాట్లాడిన వారిలో మండల సర్పంచ్‌ల ఫోరం మండలశాఖ అధ్యక్షుడు గంగాధర శంకర్, సర్పంచ్‌లు నేరెళ్ల భూమాగౌడ్, బత్తిని సత్యనారాయణ, గడ్డం అంజయ్య, కల్వకోట సవితాదేవి, చింతల మల్లేశం, నాయకులు ఉప్పుల గంగాధర్, పుల్కం నర్సయ్య, నాగారపు సత్యనారాయణ, గుజ్జుల బాపురెడ్డి, కల్వకోట శ్రీనివాసరావు, ఆగమరావు, బండ రవీందర్, మ్యాక పోచయ్య పాల్గొన్నారు.

మట్టి గణనాథులను పూజించడం శ్రేయస్కరం


మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ

గంగాధర : మట్టి గణనాథుడి ప్రతిమలను పూజించడం ఎంతో శ్రేయస్కరమని జడ్పీటీసీ ఆకుల శ్రీలత పిలుపు నిచ్చారు. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో బుధవారం మట్టి వినాయకుడి ప్రతిమలను జడ్పీటీసీ ఆకుల శ్రీలతమధుసూధన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంల టీఆర్ఎస్ నాయకులు కట్ట శ్రీనివాస్, అలువాల ప్రభాకర్, చిందం మునీందర్, చిందం శ్రీనివాస్, దూస భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల తయారీ

గంగాధర : గంగాధర మండలం ఒద్యారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం మట్టి వినాయకులను తయారు చేసి ఇంటింటా ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి వినియాకులను పూజించాలని, తద్వారా కాలుష్య నియంత్రణ సాధ్యపడుతుందని పేర్కొంటు విద్యార్థులు చాటి చెప్పారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తయారు పాఠశాల ఆవరణలో మట్టి గణనాథుల ప్రతిమలను తయారు చేయగా, వాటిని ప్రజలకు పంపిణీ చేశారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

చొప్పదండి: విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని ప్రముఖ సైకాలజిస్టు కరీం అన్నారు. బుధవారం చంప్పడిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మైండ్ పవర్ అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ సెలక్షన్స్ ప్రారంభం

రామడుగు: రామడుగు మోడల్ స్కూల్‌లో బుధవారం స్కూల్‌గేమ్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) సెలక్షన్లను నిర్వహించారు. ఈ క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ మార్కోండ కిష్టారెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ వీఎంకె రెడ్డి, ఎంఈవో వేణు కుమార్, సర్పంచ్ ఒంటెల వెంకటరమణారెడ్డి, పీడీ రవీందర్, నాయకులు మామిడి తిరుపతి, పంజాల జగన్ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ ఇవ్వాలి

● బీజేపీ ఆధ్వర్యంలో గుండి సబ్ స్టేషన్ ముట్టడి


ఏఈకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రామడుగు: నవరాత్రోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తు మండల బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని గుండి సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ప్రభాకర్‌యాదవ్, మండల అధ్యక్షుడు ఉప్పు రాంకిషన్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చి సబ్ స్టేషన్‌లోకి వెళ్లెందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి ధర్న నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిన్నారం విద్యాసాగర్, బండ తిరుపతి రెడ్డి, చంద్రమౌళి,రాజీరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం,రాజు. శ్రీధర్ అశోక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

రామడుగు:రామడుగు మండలం రెండు గ్రామాల్లో ఎమ్మెల్యే బొడిగే శోభ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గోపాల్‌రావుపేటలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ భవన్‌ను ప్రారంభించారు. అలాగే బేడ బుడిగె జంఘం సంఘం కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు.

వెంకట్రావుపల్లిలో అంబేద్కర్ సంఘ భవన నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో ఎంపీపీ మార్కోండ కిష్టారెడ్డి, ప్యాక్స్ చైర్మెన్లు వీర్ల వెంకటేశ్వర్‌రావు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, గోపాల్ రావుపేట మార్కెట్ చైర్మెన్ పుడురి మణెమ్మ, సర్పంచులు దాసరి సత్తమ్మ, మార్కోండ రమణ, ఎంపీటీసీ దాసరి లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు జూపాక కరుణాకర్ కులసంఘాల నాయకులు రేండ్ల మల్లేశం, మిర్యాల రఘు, పురాణం రమేష్, నేరెల్ల రాజు పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

చొప్పదండి: టీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే బొడిగె శోభ 2 లక్షల రూపాయల బీమా చెక్కును పంపిణీ చేశారు. చొప్పదండికి చెందిన బషీరొద్దీన్ టీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేయించుకోగా, ఇటీవల రోడ్డు ప్రమదంలో మరణించాడు. టీఆర్ఎస్ పార్టీ బీమా వర్తించగా రెండు లక్షల రూపాయల చెక్కును బషీరొద్దీన్ భార్య నూరున్నీసాకు ఎమ్మెల్యే బొడిగె శోభ బుధవారం అందజేశారు.

ఈ కార్య క్రమంలో ఎంపీపీ భూంరెడ్డి, మండల అధ్యక్షుడు మంద నర్సయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ బషీర్, నాయకులు వెల్మ మల్లారెడ్డి, గన్న శ్రీనివాస్ రెడ్డి, మునిగాల చందు, గొల్లపల్లి శ్రావణ్, మంద చందు, దొంతసారపు సంపత్, ఎడవెల్లి రాజారాం, మచ్చ రమేశ్, గాండ్ల లక్ష్మణ్, సీపెల్లి గంగయ్య, రఫి, రాపల్లి ఐలయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ పంపిణీ

గంగాధర : గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వైద రామానుజం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు. సుమారు 5 వేల రూపాయల విలువ గల నోట్ బుక్స్, పెన్నులను లయన్స్ క్లబ్ పక్షాన పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జడ్‌సీ వడ్డకొండ రవీందర్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇప్పలపల్లి శంకరయ్య, జారతి శ్రీకర్, విజేందర్‌రెడ్డి, మిట్టపల్లి రాజశేఖర్, ఉడుత శ్రీనివాస్, సర్పంచ్ లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్ర బాపురెడ్డి, నాయకులు ముద్దం నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులు సంఘం ఐక్యంగా నిలవాలి

గంగాధర : సమస్యల సాధన కోసం గ్రామ గ్రామాన బ్రాహ్మణులు ఐక్యంగా నిలవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు రాంప్రసాదరావు పిలుపు నిచ్చారు. గంగాధర మండల కేంద్రంలో బుధవారం బ్రాహ్మణ సంఘం ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

తెలంగాణలోని బ్రాహ్మణుల ఐక్యత కోసంసెప్టెంబర్ 3 న మేడ్చల్‌లో నిర్వహించే తెలంగాణ జిల్లాల కార్యాచరణ సదస్సుకు బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశం, కరపత్రాల ఆవిష్కరణలో గర్శకుర్తి సర్పంచ్ కల్వకోట సవితాదేవి, నాయకులు రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

30 నుంచి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు

చొప్పదండి: మండలస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు 30, 31 వ తేదీన ప్రారంభం కానున్నట్లు మండల విద్యాశాఖాధికారి రాజస్వామి తెలిపారు. బాల బాలికలకు ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని, 30న బాలురకు, 31న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకంతో హాజరుకావాలని, అండర్-14, అండర్-17 విభాగాల్లోపోటీలను నిర్వ హిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్‌జీఎఫ్‌ఐ కన్వీ నర్‌గా దామెర కొండాల్‌రెడ్డి, పీఈటీలు వి సూర్య ప్రకాశ్, డి సత్యానంద్, రాజ్‌కుమార్, ఎన్ స్వప్న, లావణ్యలు పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు.

మందుల షాపులలో తనిఖీలు


తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్, పోలీసులు

చొప్పదండి: చొప్పదండి మండల కేంద్రంలోని పలు మందుల షాపులను డ్రగ్ ఇన్స్‌పెక్టర్, సీఐ, ఎస్ఐలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. వైద్యుడి సూచనలతోనే మందులను విక్రయించాలన్నారు. కల్తీ మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రగ్ ఇన్స్ పెక్టర్ జూకంటి రాజు, సీఐ రమేశ్, ఎస్ఐ చంద్రశే ఖర్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ కుటుంబానికి ఆర్థిక సాయం

రామడుగు: రామడుగు మండలం దేశరాజ్‌పల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన ఎడవ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులను టీడీపీరాష్ట్ర కార్యదర్శి మెడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగారూ 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు అమిరిసెట్టి సుధాకర్, కోరె గట్టయ్య, నెరెల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన 2వ వారం




శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemax AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemax SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30

ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి
2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించినందుకు 'మార్కొని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్
3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)
4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)
5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్
6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్వోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)
7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెండర్ డి) ఎమ్మాస్టోన్
8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ
9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ
10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ
11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవిపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)
12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)
14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మంధన(క్రికెట్)
15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హంగ్జే(చైనా)
16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20న 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్
17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్ఎస్‌వి తరిణి
బి) ఐఎన్ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్ఎస్‌వి తలాష్
18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)
19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరఫున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్
20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సొహేల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్
21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్
22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లేట్ క్లబ్
23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్
24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక
25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68
26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా
27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్
28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎస్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృత వర్షిని డి) అరుంధతిరాయ్
29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం
30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్
31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఓరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ
32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు
33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెర
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నియా
34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి
35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ధక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి
37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్
38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝారియా ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్
39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్
40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరాయి టెటె - హాకీ
41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్
42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఎ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం/ బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసీడబ్ల్యుఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: w w

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: w w

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

ఆధునిక భారతదేశ చరిత్ర

1. **'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?**
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్
2. **1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?**
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్
3. **సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?**
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్
4. **ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?**
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922
5. **సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?**
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ
6. **గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?**
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్
7. **సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?**
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం
8. **గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?**
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం
9. **సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?**
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్
10. **ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?**
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి
11. **ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?**
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ
12. **గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?**
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో
13. **సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?**
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. **ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?**
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942
15. **కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?**
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా
16. **సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?**
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్
17. **భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?**
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు
18. **టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?**
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి
19. **1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?**
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా
20. **'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?**
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు
21. **1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?**
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్
22. **సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?**
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. **అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?**
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణి అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్
24. **భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?**
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి
25. **మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?**
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా
26. **నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?**
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు
27. **1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?**
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు
28. **అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?**
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం
29. **అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?**
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి
30. **సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?**
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946
31. **బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?**
ఎ) మౌడక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు
32. **ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?**
ఎ) మౌడక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ
33. **భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?**
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ
34. **తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?**
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18
35. **బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?**
ఎ) షానవాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ
36. **భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?**
ఎ) బల్లాభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 6
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్

- ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మాధవరావుకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతి
- బిల్లులు చెల్లించిన వారికి తిరిగి వాపసు ఇవ్వాలని నిర్ణయం

కరీంనగర్ టౌన్: గణేశ్ నవరాత్రోత్సవాలకు ఉచితంగా కరెంటు ఇచ్చేందుకు ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ఎస్ఈ మాధవరావు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు మండప నిర్వహకులు కరెంటును వినియోగిస్తే తాత్కాలిక విద్యుత్ చార్జీలు చెల్లించాలని, ఎక్కడైనా అనుమతి లేకుండా విద్యుత్‌ను వినియోగిస్తే సంబంధిత మండపాల నిర్వహకులతోపాటు కరెంటు కనెక్షన్ ఇచ్చిన ప్రైవేట్ ఎలక్ట్రిషియన్, లౌడ్ స్పీకర్లు, సీరీస్‌బల్బులు సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని రెండు రోజుల క్రితం ఎన్‌పీడీసీ ఎస్ఈ హెచ్చరించారు. దీంతో గణేశ్‌నవరాత్రోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు గంగుల కమలాకర్ స్పందించి బుధవారం ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ కె మాధవరావును ఆయన కార్యాలయంలో కలిసి వినాయక మండపాలకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్‌లో 1,500 వరకు, నియోజకవర్గంలోని గ్రామాల్లో 400 వరకు వినాయకుల మండపాలను ఏర్పాటు చేసి నవరాత్రోత్సవాలను నిర్వహిస్తారన్నారు.వీటన్నిటికి ఉచితంగా కరెంటు ఇవ్వాలని, నిర్వాహకులను, భక్తులను ఇబ్బందులకు గురి చేయకూడదని కోరారు. తప్పనిసరి అయితే ప్రభుత్వం నుంచి మొత్తం మండపాలకు సంబంధించిన తాత్కాలిక విద్యుత్ చార్జీలన్నిటిని ఇప్పిస్తానని, ఇకపై ఉచితంగానే కరెంటు సరఫరా చేయాలని కోరారు. ఇప్పటికే తాత్కాలిక బిల్లులు చెల్లించిన నిర్వహకులకు వారు చెల్లించిన మొత్తాన్ని వాపసు ఇవ్వాలన్నారు. దీనికిఎస్ఈ మాధవరావు సానుకూలంగా స్పందించి ఇకపై వినాయక నవరాత్రోత్సవ మండపాలకు ఉచితంగా కరెంటు ఇస్తామని, బిల్లులు చెల్లించిన వారికి వాపసు ఇస్తామని ప్రకటించారు. కరెంటు చార్జీల భారాన్ని తగ్గించినందుకు ఎమ్మెల్యేకు మండపాల నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు.


ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మాధవరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కవిత్వం రాయాలి

- సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ సిధారెడ్డి
- మౌనశ్రీ మల్లిక్‌కు దాస్యం వెంకటస్వామి స్మారక పురస్కారం


మౌనశ్రీ మల్లిక్‌కు దాస్యం వెంకటస్వామి స్మారక సాహితీ పురస్కారాన్ని అందజేస్తున్న డాక్టర్ నందిని

కరీంనగర్ కల్చరల్: కవులు కాలాన్ని, సామాజిక పరిస్థితులను, సమస్యలను దృష్టిలో పెట్టుకొని కవిత్వం రాయాలని సాహిత్య అకాడమీ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. బుధవారం వాగీశ్వరి డిగ్రీ కళాశాలలో ప్రముఖ విమర్శకుడు, రచయిత దాస్యం సేనాధిపతి తన తండ్రి దాస్యం వెంకటస్వామి పేరిట ఇస్తున్న స్మారక సాహితీ పురస్కార ప్రదానోత్సవం సమైక్య సాహితీ ఆధ్వర్యంలో జరిగింది. మూడువేల నగదు, జ్ఞాపికను తృప్తస్పృహ పుస్తకానికిగాను సినీగీత రచయిత మౌనశ్రీ మల్లిక్‌కు డాక్టర్ నందిని సిధారెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురస్కారాలు ప్రేరణను, ప్రోత్సాహాన్ని మాత్రం అందిస్తాయని అన్నారు. పురస్కార ప్రదాత దాస్యం సేనాధిపతితోపాటు స్వీకర్త మౌనశ్రీ మల్లిక్‌ను అభినందించారు. డాక్టర్ కలువకుంట రామకృష్ణ పుస్తక సమీక్ష చేశారు. సమైక్య సాహితీ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, గజేందర్ రెడ్డి, గాజుల రవీందర్, డాక్టర్ బీవీఎన స్వామి, కేఎస్ అనంతాచార్య, కవులు, రచయితలు పాల్గొన్నారు.

‘బెస్ట్ టీచర్ అవార్డులకు నామినేషన్లను సమర్పించండి’

కరీంనగర్ టౌన్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా బెస్ట్ టీచర్ అవార్డుల ప్రదానం చేసేందుకు నామినేషన్లను ఈ నెల 26వ తేదీలోగా సమర్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి మండల విద్యాధికారులను ఒక ప్రకటనలో ఆదేశించారు. ప్యానెల్ గ్రేడ్ హెచ్‌ఎం, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్/పీఈటీ, ఎల్‌పీటీ/హెచ్‌పీటీల నుండి ఒక్కొక్కరికి, స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ/సమాన కేడర్ టీచర్లకు ఇద్దరి చొప్పున అవార్డులకు ఎంపిక చేసి సీల్డ్ కవర్ ద్వారా నిర్ణీత నమూనాలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

గణేశ్ నిమజ్జన ఫిర్యాదులపై కలెక్టరేట్‌లో హెల్ప్‌లైన్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్: జిల్లాలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలున్నా తెలుసుకుని పరిష్కరించుటకు కలెక్టరేట్‌లో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా, నిమజ్జనం సందర్భంగా నగర ప్రజలకు ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఎదురయితే వెంటనే హెల్ప్‌లైన్, టోల్‌ఫ్రీ నంబర్ 0878-2234731కు ఫోన్ చేసి తెలపాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి, అరెస్టు నిరంకుశ పాలనకు నిదర్శనం

- డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం

కరీంనగర్ అర్బన్: పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్‌లో బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణంపై ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పోలీసులు కాంగ్రెస్ నాయకులపై దాడి చేసి అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ఒక ప్రకటనలో అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లోపభూయిష్టంగా జరుగుతుందని మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చి వాయిదా వేయాలని కోరామన్నారు. మళ్లీ పెద్దపల్లిలో ప్రజాభిప్రాయసేకరణ పేరుతో చేపట్టిన కార్యక్రమానికి తమ అభిప్రాయాలను తెలిపేందుకు వచ్చిన మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి హర్కాలవేణుగోపాల్‌రావులపై పోలీసులు దాడి చేసి అరెస్టు చేశారన్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.